ఈనాడు కడప

గురువారం 24 ఆగస్టు 2017 16 పేజీలు



అత్యవసర శకటాలనే అడ్డదారి ఆదాయ మార్గంగా మార్చుకున్నారు. ఆస్పత్రులను పంచుకుని ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు.. అత్యవసరంలో ఊపిరి ఉన్నంతసేపూ ఉక్కిరిబిక్కిరి చేసేయడం.. ప్రాణం పోగానే రెట్టింపు ధరలతో వేధించడం వారికే చెల్లుతోంది. రిమ్స్ నుంచి పరిసర ప్రాంతాలకు మృతదేహం తీసుకెళ్లాలన్నా రూ. వేలల్లో అడుగుతున్నారు. పట్టించుకోవాల్సిన రవాణా శాఖ, కట్టడి చేయాల్సిన పోలీసులు మాటలకే పరిమితం అయ్యారు. మొత్తంగా కడపలో అంబులెన్స్ నిర్వాహకులు, యజమానుల దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది.

కుయ్..కుయ్ మెయ్..మెయ్

- జిల్లా కేంద్రంలో అత్యవసర వాహన యజమానుల ఇష్టారాజ్యం
- రోగుల నుంచి అడ్డదిడంగా దోపిడీ.. అడిగినంత ఇవ్వకుంటే అంతే
- తిరుపతికి వెళ్లాలంటే రూ.7 వేలు.. వేలూరుకు రూ.10 వేల అద్దె
- రిమ్స్ నుంచి కడపకు మృతదేహం తేవాలన్నా రూ.2 వేలు ఇవ్వాల్సిందే
- రాత్రిపూట రెట్టింపు వసూళ్లు.. ఆసుపత్రులను పంచుకుతింటున్నారు

ఈనాడు–నిఘావిభాగం

కడపలో సుమారు 50 పైబడి అంబులెన్స్‌లు ఉన్నాయి. ఇందులో సుమారు 25 వరకు పాత రిమ్స్ వద్ద, మరో 25 వరకు కొత్త రిమ్స్ వద్ద ఉంటున్నాయి. ఇక్కడి నుంచి రోగులను సీరియస్‌గా ఉన్నప్పుడు తిరుపతి, కర్నూలు, వేలూరుకు తీసుకెళ్తుంటారు. కడప నగరం నుంచి తిరుపతికి రమారమి రూ.3 వేల నుంచి రూ.4 వేలకు వెళ్లవచ్చు. అదే టెంపోస్థాయి పెద్దవాహనం అయితే రూ.6 వేల నుంచి రూ.7 వేల వరకు వసూలు చేయవచ్చు. అంబులెన్సుదారులు మాత్రం బాదేస్తున్నారు. తిరుపతికి రూ.7 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. వెంటిలేటర్ వాహనానికి అద్దె మరింత ఎక్కువగా ఉంటోంది. ఆ వాహనంలో తప్పనిసరిగా వైద్యుడు, టెక్నీషియన్ ఉండాలి. వారికి మరో రూ.8 వేలు చెల్లించాల్సి వస్తోంది.

ఇదీ పరిస్థితి.. : అంబులెన్సుల అనుమతుల నుంచి ఫిట్‌నెస్ వరకు అనేక రీతుల్లో పర్యవేక్షణ రవాణాశాఖ చూస్తుంది. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే పోలీసుశాఖదే బాధ్యత. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని అత్యవసర వాహనాలు అధ్వాన పరిస్థితుల్లో కనిపిస్తున్నా అడిగేవారే కరవయ్యారు. కొన్ని వాహనాల్లో ఆక్సిజన్ వ్యవస్థలు లేకపోగా.. ఉన్నా పనిచేయడం లేదు. కనీసం సరైన స్ట్రెచర్ సదుపాయమూ లేదు. ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండటం లేదు. వాహనాల కండీషన్ అంతంతమాత్రమే. కాలం చెల్లిన వాటినీ వినియోగిస్తున్నారు. నిర్ణీత దూరాన్ని బట్టి సొమ్ము వసూలు చేయాలన్న నిబంధన పాటించడం లేదు. అంబులెన్స్ నిర్వాహకులు కొందరు బృందాలుగా ఏర్పడి ఆసుపత్రులను పంచుకొన్నారు. ఆయా ఆసుపత్రుల వద్ద వారి వాహనాలే ఉంటాయి. వారు చెప్పిందే ధర. అంత మొత్తం ఇచ్చుకోలేమంటే రోగి ప్రాణం పోతున్నా

(మిగతా 7లో)

పీఠం దక్కేదెవరికి ?

- డీఈవో.. సశిఅ పథక అధికారి సీట్ల కోసం యత్నం
- జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయవర్గాల్లో విస్తృత చర్చ
- జాబితాలో పలువురి పేర్లు



కడప విద్య, న్యూస్‌టుడే

రూ.40 లక్షలు ఖర్చు చేసుకుని కూర్చున్న సీటులో సహ అధికారి సహకారం పూర్తిస్థాయిలో లభించేలా చేసుకోగలిగితే ఆర్థికంగా తన పని సులభమవుతుందన్న ఆలోచనలో ఒకరు.. ఇటీవల జరిగిన బదిలీల కౌన్సెలింగ్ చివరి రోజున ఉపాధ్యాయుల ఉద్దేశపూర్వక గైర్హాజరును చూసీ చూడనట్లు వ్యవహరించి పరోక్షంగా సహకరించిన ఆరోపణలు ఎదుర్కొని కుర్చీ రేసులో ఉన్నానంటున్న మరొకరు.. సీనియారిటీ జాబితా, సాధారణ పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయిలో పదోన్నతుల ప్రక్రియ జరిగితే ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు రానున్న జిల్లాకు చెందిన అధికారులు ఇంకొక వైపు.. మొత్తంగా జిల్లా విద్యాశాఖాధికారి, సర్వశిక్షా అభియాన్ (సశిఅ) జిల్లా పథక అధికారి పోస్టులకు సంబంధించి ఎవరెవరితో ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారన్న విషయమై అటు జిల్లా విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ సిబ్బంది.. ఇటు ఉపాధ్యాయ వర్గాల్లోనూ ప్రస్తుతం చర్చలు సాగుతున్నాయి.

● ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న శైలజ కొద్ది నెలలుగా జిల్లా విద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేసిన బండ్లపల్లె

(మిగతా 7లో)

నంద్యాలపై పందేల జోరు



- ప్రొద్దుటూరు వాసులతో గోదావరి జిల్లాల నుంచి బెట్టింగ్
- జిల్లాలో రూ.150 కోట్లకు పైగా పందేలు కాసినట్లు అంచనా

కడప సంక్షేమం, న్యూస్‌టుడే : రాష్ట్ర ఎన్నికల చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన నంద్యాల ఉప ఎన్నికలు కడప జిల్లాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. జిల్లాకు చెందిన రెండు రాజకీయ పార్టీల ప్రధాన నాయకులు, ఆయా పార్టీల ద్వితీయశ్రేణి నాయకులు దాదాపుగా 20 రోజుల పాటు నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లా నాయకులు కర్నూలు జిల్లాకు వెళ్లిన రోజు నుంచి నంద్యాలలో ఆయా పార్టీలకు గల బలాబలాలను ఎవరికి తోచిన రీతిలో వారు చెబుతూ వచ్చారు. ఓటింగ్ బుధవారం పూర్తవడంతో కొందరు నాయకులు పందేలకు తెరతీశారు. పందేలకు ప్రసిద్ధిగాంచిన ఆంధ్రా పసిడిపురి ప్రొద్దుటూరులో ఇది ఎక్కువగా ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. నంద్యాలలో గెలుపు ఎవరిదన్న అంశంపై నాయకులు, కార్యకర్తలతో ఉన్న పరిచయాలతో ఆరా తీశారు. గోదావరి జిల్లాల వారు నంద్యాలలో విజయంపై ఎక్కువగా ప్రొద్దుటూరు వాసులతో పందేలు కాసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. జిల్లాకు చెందిన వారు సైతం పందేలకు సై అని

(మిగతా 7లో)

జడ్పీ సీఈవోగా ఆనంద్

జిల్లా పరిషత్(కడప), న్యూస్‌టుడే : జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా కె.ఆనంద్‌ను నియమిస్తూ రాష్ట్ర ముఖ్యకార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.



చాలా కాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. జేసీ శ్వేత అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బుధవారం రాష్ట్రంలోని పలు జిల్లాలకు జడ్పీ సీఈవోలను ప్రభుత్వం నియమించింది. కర్నూలు జిల్లా పంచాయతీ అధికారిగా 8 నెలలు పనిచేసి సెలవులో ఉన్న కె.ఆనంద్‌ను కడపకు బదిలీ చేశారు. కడప పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను నెల్లూరు జడ్పీ సీఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వక్కిలేరు... వాటాలేసేశారు

- ఖాజీపేట పంచాయతీ నడిబొడ్డున కబ్జాల పర్వం
- నీటివనరునే ఆక్రమించి సాగు చేస్తున్న దైన్యం

వక్కిలేరు చిక్కిపోతోంది.. కబ్జాల కోరల్లో నలిగిపోతోంది.. ఖాజీపేట పంచాయతీ నడిబొడ్డున కబ్జాల పర్వం సాగుతోంది.. కాపాడాల్సిన రెవెన్యూ వర్గాలే కళ్లప్పగించి చూడటం.. ఆక్రమణదారులకే వత్తాసు పలకడం అక్రమాలకు సాక్షిభూతంగా నిలుస్తోంది కడప జిల్లాలోనే కీలకమైన ఖాజీపేట పంచాయతీ పరిధిలో వక్కిలేరు అక్కడి ఆయకట్టుకు ఏళ్ల తరబడి నీటి ఆధారంగా ఉంది. మండలంలోని రంగాపురం సమీపంలో ప్రారంభమయ్యే ఈ పాయ.. కడప-కర్నూలు కాల్వకు అనుసంధానమై ఉంటోంది. సుమారు రెండు కిలోమీటర్ల మేర కొనసాగి చివరకు బీచువారిపల్లి, సుంకేశుల వద్ద ఆయకట్టు కాల్వలతో అంతర్ధానమవుతోంది. మొత్తం 600 ఎకరాలకు ఇదే ప్రధాన నీటి వనరు కాగా.. ఇక్కడే ఇబ్బంది ఏర్పడింది. కీలకమైన ఈ వక్కిలేరు ప్రస్తుతం కబ్జాల కోరల్లో చిక్కింది. ఏళ్ల తరబడి ఎక్కడికక్కడ ఆక్రమణదారులు కబ్జాలకు తెగబడుతున్నారు.

ఈనాడు, కడప – న్యూస్‌టుడే, ఖాజీపేట

వక్కిలేరుపై అనేక చోట్ల కబ్జారాయుళ్లు పాగా వేశారు. ఖాజీపేట పంచాయతీ ఆనుకునే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. ఇక్కడ జాతీయ రహదారి ఆనుకుని ఎక్కువ మేర ఆక్రమణల్లో చిక్కింది. చాలా వరకు పూడ్చేశారు. పూడ్చిన చోట ప్రస్తుతం సాగుచేసుకుంటున్నారు. వక్కిలేరులోనే బోర్లు వేసి

(మిగతా 7లో)



వంకలో ఆక్రమణలు ఓ వైపు.. రహదారి మరో వైపు..

పూడికతో నిండిపోవడంతో ఇలా తయారైంది

విశ్వవిద్యాలయం.. అక్రమాల నిలయం

★ రోజు రోజుకి పెరుగుతున్న సమస్యలు
★ వివాదాల అడ్డాగా మారిన యోవేవి
★ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న అధికారులు

యోవేవి (కడప, న్యూస్‌టుడే): దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కలలుగన్న యోగి వేమన విశ్వ విద్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలనే ఉద్దేశంతో ఏ విశ్వవిద్యాలయంలోలేని కొత్త విభాగాలను ఇక్కడ ప్రవేశ పెట్టారు. అలాంటి విశ్వ విద్యాలయాన్ని కొంత మంది అధికారులు అడ్డదారుల్లో ముందుకు నడిపిస్తున్నారు. విశ్వ విద్యాలయ పరువు, ప్రతిష్టలను గంగలో కలుపుతున్నారు. ప్రైవేటు కళాశాల యజమాన్యాల ప్రలోభాలకు లొంగి అధికారులు అక్రమబాట పడుతున్నారు. విద్యారంగంలో విలువలు పెంచి సమాజాన్ని పునరుద్ధరిస్తామన్న ప్రమాణాలతో ప్రైవేటు కళాశాలలు అనుమతి పొంది, ఇప్పుడు విద్యార్థులను ప్రలోభపెట్టి కేవలం కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్‌మెంట్స్ కోసం, నామమాత్రం కళాశాలలను నడుపుతున్నారు. ఇటీవల జరిగిన పలు సంఘటనలు విశ్వవిద్యాలయ ప్రతిష్టను మసకబారేలా చేస్తున్నాయి.

★ యోగి వేమన విశ్వ విద్యాలయం పలు సమస్యలు, వివాదాలతో వార్తల్లోకి ఎక్కుతోంది. ఒక సమస్య పోయిన తర్వాత వెంటనే మరొకటి వచ్చిపడుతున్నాయి. వీటిని పరిష్కరించడానికి యోవేవి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. వసతి గృహాల సమస్య, పరిశోధక విద్యార్థులు సమస్య, నిధుల కొరత, అఫిలియేషన్, భూకబ్జాలు, నకిలీ పత్రాల సమస్య ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో యోవేవి చిక్కుకుపోయింది. ఈ సమస్యలన్నింటినీ విద్యార్థి సంఘాలు ఎత్తి చూపడం మరో సమస్యగా మారింది. అసలు ఈ సమస్యలు అన్ని యోవేవి అధికారులు తెలిసి చేసిన తప్పులా.. లేక తెలియకుండా చేసిన తప్పులా అని ఎవరికీ తెలియడం లేదు. అఫిలియేషన్ ప్రక్రియలో కోట్లకు కోట్లు ముడుపులు తీసుకున్నారని, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నా యోవేవి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తు అనే సామెతను గుర్తు చేసే విధంగా వ్యవహరిస్తున్నారు. నకిలీ ధ్రువ పత్రాలతో గుర్తింపు పొందిన విషయం మాకు తెలియదు, పత్రాలు నకిలీవా, అసలువా మాకు తెలియదు అని చాలా తేలికగా సమాధానం చెబుతున్నారు యోవేవి అధికారులు. విద్యార్థులు ఉపకార వేతనాలు పొందడానికి, విద్యార్థుల ఆదాయ ధ్రువీకరణాలు పరిశీలించడానికి సంక్షేమ అధికారులను విశ్వ విద్యాలయానికే రప్పిస్తున్నారు. అలాంటిది అనుబంధ కళాశాలల ధ్రువపత్రాలు పరిశీలించేందుకు ఎందుకు రెవెన్యూ అధికారుల సహాయం తీసుకోలేదు. విద్యార్థులకు ఒక న్యాయం, యోవేవి అధికారులకు ఒక న్యాయమా.. అని విద్యార్థులు మండిపడుతున్నారు.

అధికారుల వైఫల్యం? : నకిలీ ధ్రువ పత్రాలతో శాశ్వత గుర్తింపు పొందారని యోవేవి అధికారులకి తెలిసి కూడా పది రోజులవుతుంది. ఆ కళాశాలలపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దోషి అని తెలిసిన తర్వాత కూడా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియడం లేదు. అఫిలియేషన్ ఇవ్వడంలో సీడీసీ అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించినా దానికి మాకు ఎలాంటి సంబంధం లేదనే తీరు యోవేవి అధికారులలో స్పష్టంగా కనిపిస్తుంది. అధికారులే అన్ని అక్రమాలు చేసి, అవి బయటపడిన తర్వాత కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వల్లానే ఇలా జరిగిందని చెబుతున్నారు. స్వయంగా కుల సచివులే.. ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు లేదని చెప్పడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. భూ కబ్జా జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు సర్వే పనులు పరిశీలన చేస్తున్న యోవేవి అధికారులు అన్ని చెప్పడానికే పరిమితమయ్యారు. కానీ ఇంత వరకు కచ్చితంగా ఈ భూమి విశ్వవిద్యాలయానికి చెందినదా? కాదా? చెప్పలేదు. విద్యార్థులు, విద్యార్థి సంఘాలు కలగజేసుకునేంత వరకు భూ కబ్జాపై చర్యలు తీసుకోలేదు. ఇంత నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని, అధికారులపై విద్యార్థులు, విద్యార్థి నాయకులు రాయలసీమ విద్యార్థి వేదిక జిల్లా కన్వీనర్ నాగార్జున, యోవేవి కన్వీనర్ భరత్ మండిపడుతున్నారు.

కనపడని యోవేవి కమిటీలు : సమస్య తలెత్తిన రోజున కమిటీ వేస్తాం.. విచారిస్తాం అని విద్యార్థులకు చెప్పారు. కానీ ఇంత వరకు లెక్కలేనన్ని కమిటీలు వేశారు. అందులో ఒకటి, రెండు కమిటీలు తప్ప మరే కమిటీ కానరాకుండా పోయింది. ఉదాహరణగా చెప్పాలంటే ప్రొద్దుటూరులోని వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల మార్కులలో తప్పిదాలు జరిగాయని, స్వయంగా ఆ కళాశాల ప్రిన్సిపాలే.. యోవేవి ఉపకులపతికి లేక రాశాడు. దీంతో అప్పుడు దానిపై కమిటీ వేశారు. ఇది జరిగి సంవత్సరం పూర్తయినా ఆ కమిటీ ఏమైంది.. ఏమి తేలిందనేది ఇప్పటి వరకు తెలియదు. ఇదే కాదు యోవేవిలో ఇలాంటి కమిటీలు, సంఘటనలు అనేకం. అసలు ఎందుకింత దారుణంగా ప్రవర్తిస్తున్నారో తెలియడం లేదు. నిజాలు కళ్ల ముందు ఉన్నా, కమిటీ వేస్తామంటున్నారు. కమిటీ అంటేనే.. అధికారుల అక్రమార్కులని కాపాడేందుకేనని అర్థం చేసుకోవచ్చని విద్యార్థులు చెబుతున్నారు.



యోగి వేమన విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం

పారదర్శకంగా అఫిలియేషన్ ప్రక్రియ



ఈ సంవత్సరం నుంచే అఫిలియేషన్ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ చేస్తున్నాం. గతంలో ఏం జరిగిందో నాకు తెలియదు. నేను కుల సచివుడిగా ఉన్నప్పుడు ఎలాంటి అక్రమాలకు చోటివ్వను. అన్ని పనులు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాను. విద్యార్థి సంఘాలు, నాయకులు మా పనిని చేసుకొనిస్తే బాగుంటుంది. ఇక నుంచి అఫిలియేషన్‌లో ఒక్క యోవేవి ఆధీనంలోనే కాకుండా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధీనంలో కూడా ఉంటుంది. ఫలితంగా అఫిలియేషన్ ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉంటుంది. తప్పు చేసిన వారిని వదిలి పెట్టం.. కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కూడా ఈ విధంగానే జరిగింది. అక్కడ సుమారుగా 150 కళాశాలల అఫిలియేషన్ రద్దు చేశాం. అదే విధంగా ఇక్కడ కూడా ముందుకు వెళతాం.

- ఆచార్య కె.చంద్రయ్య, యోవేవి కులసచివులు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



మనోజ్‌కుమార్‌రెడ్డి

బద్వేలు, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో బుధవారం తెల్లవారుజామున మనోజ్‌కుమార్‌రెడ్డి(23) అనే యువకుడు మృతి చెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి నిత్యపూజారెడ్డి కుమారుడైన మనోజ్‌కుమార్‌రెడ్డి కడప నుంచి ద్విచక్రవాహనంపై బద్వేలుకు వెళ్తుండగా నందిపల్లె సగిలేరు వంతెనపై తీవ్రగాయాలపాలై పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించినట్లు వెల్లడించారు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వివరించారు. అయితే స్థానికంగా ఉన్న 903 సర్వేనెంబరులోని స్థలం విషయమై బద్వేలుకు చెందిన తుమ్మలూరు సరస్వతి, నిత్యపూజారెడ్డి మధ్య వివాదాలు నడుస్తున్నాయని చెప్పారు. కుమారుడి మృతిపై తమకు అనుమానాలున్నాయని మృతుడి తల్లి రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



మనోజ్‌కుమార్‌రెడ్డి మృతదేహం వద్ద విలపిస్తున్న తండ్రి నిత్యపూజారెడ్డి

మా కుమారుడిది హత్యే.. ప్రమాదం కాదు : నిత్యపూజారెడ్డి ఆరోపణ

తన కుమారుడు మనోజ్‌కుమార్‌రెడ్డిది హత్యేనని మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి నిత్యపూజారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వాసుత్రి వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. పథకం ప్రకారమే తుమ్మలూరు సరస్వతీ ఆమె భర్త వీరభాస్కర్‌రెడ్డి, ముడుమాల మహేశ్వరరెడ్డి, రామిరెడ్డి, సుబ్బారెడ్డి మరో ఆరుగురు తమ కుమారుడి మరణానికి కారణమని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ద్విచక్రవాహనంపై వస్తున్న మనోజ్‌కుమార్‌రెడ్డిని వాహనంలో వెంబడించి ఢీ కొట్టారని ఆరోపించారు. ఎవరికీ అనుమానం రాకుండా రహదారి ప్రమాదంగా చిత్రీకరించారన్నారు.

నేతలు పరామర్శ : కుమారుడిని కోల్పోయిన నిత్యపూజారెడ్డి దంపతులను మాజీ మంత్రి డీఎల్ రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు పురపాలిక ఛైర్మన్ పార్థసారథి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తదితరులు పరామర్శించారు.

కరవు నివారణకు ప్రజా ఆందోళనలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కరవు నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. కరవు నివారణకు ప్రజా ఆందోళనలు నిర్వహిస్తామని భాకమా రాష్ట్ర కమిటీ నాయకులు నారాయణ అన్నారు. రైతాంగ సమస్యలు, కరవు నివారణ అన్న అంశాలపై కడపలోని పార్టీ కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లానే రాయలసీమలో కరవు విలయతాండవం చేస్తున్నదని విమర్శించారు. కరవు నివారణకు పెండింగ్‌లోని ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తెలుగు గంగ, హంద్రీనీవా, జీఎన్ఎస్ఎస్‌లకు 30 ఏళ్ల కిత్రం ప్రారంభించినా ఇప్పటికీ ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరవు తాండవిస్తుందని, సీమవాసులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర లభించక రైతాంగం నానా అవస్థలు పడుతుందని అన్నారు. కరవు నివారణకు ప్రభుత్వం స్పందించేంత వరకు ప్రజా ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో రామ్మోహన్, దస్తగిరిరెడ్డి, పాపిరెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాకమా రాష్ట్ర కమిటీ నాయకులు నారాయణ

రిమ్స్‌లో అనాథ మహిళ మృతి

కడప రిమ్స్, న్యూస్‌టుడే : రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో బుధవారం గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. వారం రోజులుగా ఈమె రిమ్స్ పరిసర ప్రాంతాల్లో ఉంటూ రిమ్స్‌లో వైద్యం తీసుకుంటూ ఉండేదని కొందరు స్థానికులు చెబుతున్నారు. రోగ తీవ్రత ఎక్కువ కావడంతో ఈమె బుధవారం మృతి చెందింది. రిమ్స్ ఆర్ఎంవో వెంకటశివ వచ్చి పరిశీలించి వివరాలు ఏమీ తెలియక పోవడంతో రిమ్స్ శవాగారానికి తరలించారు. ఎవరైనా ఉంటే రిమ్స్ అధికారులను సంప్రదించాలని కోరారు.

29న మిగులు సీట్లకు కౌన్సెలింగ్

వేంపల్లె, న్యూస్‌టుడే: ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలలో సూపర్‌న్యూమరరీ కింద మిగిలిపోయిన సీట్లకు ఈనెల 29న తుది విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ పరిపాలనాధికారి డాక్టర్ అమరేంద్రకుమార్ తెలిపారు. ఈ మేరకు వర్సిటీ అధికారులు ఆదేశాలు జారీ చేశారని ఆయన వెల్లడించారు. ఆయా మండలాల్లో సామాజిక వర్గాలవారీగా పదో తరగతిలో టాపర్లను ఎంపిక చేసి మిగిలిపోయిన 70 సీట్లను భర్తీచేస్తామన్నారు.



మట్టితో చాలయ్యా!

మా అమ్మ పార్వతీదేవి నన్ను పసుపుతోనూ, నలుగుతోనూ తీర్చిదిద్దింది. కానీ మీరేమో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేస్తున్నారు. పండగ తర్వాత నన్ను ఏ ఏట్లోనో పడేస్తున్నా, అది కరగక.. ఏ మూలకో చేరుకుని అవయవాల్లేని విగ్రహంగా మిగులుతున్నాను. నేనేమీ మిమ్మల్ని బంగారం అడగట్లేదు కదా! మట్టితో చేసిన విగ్రహం చాలు నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. పీవోపీ విగ్రహాలతో అంద విహీనున్ని చేయకండి.

ఏ కార్యక్రమం చేద్దామనుకున్నా ఎలాంటి విఘ్నాలు ఎదురు కాకుండా చూడమని ముందుగా నన్నే పూజిస్తారు. నేను కూడా నా భక్తులకు ఏ పనిలోనూ ఎలాంటి అడ్డంకులు రాకుండా చూస్తాను. మరి మీ పట్ల నేను అంత ఆపేక్ష చూపిస్తున్నప్పుడు.. మీరు కూడా క్రమశిక్షణ గల భక్తుల్లా ప్రవర్తించాలి కదా.. నాకు మంచి పేరు తేవాలి కదా.. అయితే నా పండగ వినాయక చవితి వస్తుందంటే కొందరి 'అతి' నాకు బాధ కలిగిస్తోంది. పండగ ముందు ఆ విషయాలు మీతో పంచుకుంటే అలాంటి వాటి జోలికెళ్లరని అనుకుంటున్నాను.. మరి నా బాధేంటో కాస్త ఆలకించండయ్యా..

ఎన్‌జీవో కాలనీ(కడప), న్యూస్‌టుడే:

ఏడాదికోసారి కదా అని నేను మీ వద్దకు వస్తే కనీసం ఓ భక్తి పాట వినిపించదు.. ఓ ఆధ్యాత్మిక ప్రసంగం కనిపించదు. ఎటు చూసినా 'రింగ రింగ' పాటలే.. వెకిలి పాటలు, పిచ్చి డ్యాన్సులతో నా చెవులకే చిల్లులు పడేలా చేస్తున్నారు. భక్తి పారవశ్యంతో కూడా నాట్యమాడే వాళ్లున్నారు కానీ మీలా కాదు మరి! పందిరిలో పూజా సామగ్రితో సువాసనలు వెదజల్లాలి కానీ తాగి నా పందిరి వద్ద తందనాలు ఆడుతున్నారేంటి? చూసే వారికి అసహ్యం కలిగించేలా ఆ అవతారాలేంటి? ఇలా అయితే నేను మీ దగ్గర ఎలా ఉండగలను!



వినండి దేవుని మాట.. కనండి మనుషుల లీల!

అతి భక్తులకు వినాయకుడి వినతి!



వేలం వెర్రి వద్దు..

నన్ను ఏడాదికేడాదికి ఎత్తు పెంచేస్తున్నారు. ఒకరితో ఒకరు పోటీ పడుతున్నట్లు లేదు. నాకు నాతోనే పోటీ అన్నట్లు ఎత్తు పెంచేస్తున్నారు. ఎంత ఎత్తు అన్నది కాదు నాయనా.. ఎంత భక్తి ఉందన్నది నేను చూసేది. ఎత్తు వల్ల కొన్ని ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తలెత్తుతాయన్నది గుర్తించుకోవాలి.



నా పేరుతో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకండి

నగరంటో అసలే ఇరుకు రోడ్లు, ఎక్కడికక్కడ గోతులు, విపరీతమైన వాహన రద్దీ, ఇలాంటి పరిస్థితుల్లో రహదారులు ఆపేసి, అడ్డంగా పందిర్లు వేస్తున్నారు. ఊరేగింపుల పేరిట గంటల తరబడి ప్రయాణాలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. నా పేరిట జనానికి ఇబ్బంది కలిగించడం భావ్యమా?




చందాలు ఇస్తేనే తీసుకోండి..

కొందరు నా పేరు చెప్పి చందాలు వసూలు చేస్తున్నారు. ఇస్తే స్వీకరించటంలో తప్పులేదు. కానీ బలవంతపు వసూళ్లు వద్దు. కొందరు 'ఇవ్వాల్సిందే' అన్న విధంగా ప్రవర్తిస్తున్నారు. నాకు చెడ్డ పేరు తెస్తున్నారు.



నా మూషికం భయపడుతోంది..

భారీ డ్రమ్ముల శబ్దంతో నా మూషికం దారెత్తిపోతుంది. ఇక చుట్టు పక్కల వారి పరిస్థితి మరీ దీనం.. భక్తి పాటలు స్థానంలో ఈ గోల భరించలేక, మీ ఎదురుగా ఏమీ అనలేక తిట్ల దండకం అందుకుంటున్నారు. విద్యార్థులు చదువుకోలేని పరిస్థితి. ఇళ్లలో ఉన్న వారు మాట్లాడుకోవాలన్నా ఇబ్బంది పడి, తలుపులు మూసుకుని ఉంటున్నారు. కాస్తా ఆ సౌండ్ తగ్గిస్తే పోయదేముంది నాయనా!



లడ్డూ కావాలా నాయనా

నాకు లడ్డూ ఇష్టమని ఎప్పుడైనా చెప్పానా, ఉండ్రాళ్లు కదా నా ఆహారం మరి లడ్డులేమిటి..? వాటి పరిమాణాలేంటి? వేలం పాటలేంటి? ఎవరు చెప్పారయ్యా మీకు ఇలాంటి పనులు చేయమని? ఉత్సవం ఆఖరు రోజున రూ.వేలు, లక్షలు పెట్టి నా పేరిట లడ్డూ కొంటున్నారు. మరి ఆ సొమ్ము ఏమవుతుందో ఎవరికీ తెలియదు. అయినా ఈ సంస్కృతి ఎక్కడ నుంచి వచ్చిందో..?



నాకే తెలియని అవతారాలు

ఏ దేవుడికి ఎన్ని అవతారాలున్నాయో మీకు తెలుసోలేదో గానీ, నాకు మాత్రం ఏడాదికేడాదికి వాటి సంఖ్యా పెరిగిపోతోంది. నాకే తెలియని కొత్త అవతారాలతో విగ్రహాలు పుట్టుకొచ్చేస్తున్నాయి. ఎందుకయ్యా నా రూపాన్ని మార్చేస్తున్నారు. సహజసిద్ధమైనది బొజ్జ గణపయ్య అన్న విషయం మీకు తెలియనిదా?

జిరాక్సు నోట్లు వస్తున్నాయ్.. జాగ్రత్త



రూ. 2000 జిరాక్సు నోటు

మంగళవారం రాత్రి సుమారు పదిగంటల సమయం. శివాలయం ప్రాంతంలోని ఒక సూపర్‌మార్కెట్ యజమాని తన దుకాణాన్ని మూసే ప్రయత్నంలో ఉన్నారు. షట్టర్ దించే సమయంలో ఓ వ్యక్తి హడావిడిగా అక్కడికి వచ్చాడు. ఏవో కొన్ని సామగ్రి కావాలంటూ చెప్పాడు. వాటిని అందించగానే రూ. 2000 నోటు ఇచ్చాడు. ఆ నోటును గల్లా పెట్టెలో వేసుకుని తిరిగి చిల్లర ఇచ్చే సమయంలో ఎందుకో యజమానికి అనుమానం కలిగింది. ఆ నోటును జాగ్రత్తగా పరిశీలిస్తే అసలు విషయం బయటపడింది. అది కలర్ జిరాక్స్ కాగితమని తేలిపోయింది. దీంతో నోటు ఇచ్చినవ్యక్తి నోటమాట రాలేదు. ఆ నోటును ఎవరో తనకు ఇచ్చారని, పొరపాటైందని చెబుతూ అక్కడినుంచి వెళ్లిపోయాడు. రూ.10 ఇస్తే ఇలాంటి కలర్ జిరాక్స్ కాగితం వచ్చేస్తుంది. దాంతో రూ. 2000 సంపాదించవచ్చని చాలామంది ప్రయత్నిస్తుంటారు. అందుకే ప్రతిఒక్కరు ఆర్థిక వ్యవహారాలపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. -రైల్వేకోడూరు, న్యూస్‌టుడే

ఇదేనా మీరు చేసే ఉపకారం?

రిమ్స్‌లో విధులు బహిష్కరించిన హౌస్‌సర్జన్లు

కడప రిమ్స్, న్యూస్‌టుడే: రోగులకు అలుపెరుగని సేవలు అందిస్తున్న హౌస్ సర్జన్లకు నాలుగు నెలలుగా ఉపకార వేతనం ఇవ్వక పోవడం బాధాకరమని హౌస్‌సర్జన్లు బుధవారం విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. రిమ్స్ ఐపీ భవనం ఎదురుగా బైఠాయించి నిరసనలు తెలిపారు. అనంతరం రిమ్స్ ఓపీ వరకు ర్యాలీ నిర్వహించి డైరెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఆయనకు సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా హౌస్ సర్జన్లు మాట్లాడుతూ.. రిమ్స్‌లో రోగులకు రాత్రి పగలు అనే తేడాలు లేకుండా నిత్యం వైద్య సేవలు అందిస్తున్నాం.. మా సేవలకు గానూ ప్రభుత్వం నెలకు కొంత ఉపకార వేతనం చెల్లిస్తూ ఉంది. అయితే సిబ్బంది నిర్లక్ష్యం వల్ల నాలుగు నెలలుగా మాకు ఉపకార వేతనం అందడం లేదు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీబీఎస్ చదువుతున్న రోజులన్నీ మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి డబ్బులు పంపుతుండే వారని చదువులు అయిపోయినా ఇప్పటికీ ఖర్చులకు వారిని డబ్బులు అడగడం సరికాదని వాపోతున్నారు. తల్లిదండ్రులకు భారం కాకుండా నెల నెలా వస్తున్న ఉపకార వేతనంతో సర్దుకుపోతున్నామని అన్నారు. నాలుగు నెలలుగా ఉపకార వేతనం రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. ఈ విషయంపై రిమ్స్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణం ఉపకార వేతనాలు మంజూరు చేయించాలని లేకపోతే విధులకు హాజరయ్యేది లేదని హెచ్చరించారు. డైరెక్టర్ డాక్టర్ శశిధర్, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్, ఆర్ఎంవో డాక్టర్ వెంకట శివ హౌస్ సర్జన్లతో సమావేశమై ఉపకార వేతనాల విషయంపై చర్చించారు. ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఉపకార వేతనాల బిల్లులు ఇప్పటికే పైఅధికారులకు పంపించడం జరిగిందని వారం లోపల అందరి ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందని చెప్పడంతో ఆందోళన విరమించారు.



డైరెక్టర్ కార్యాలయంలో తమ సమస్యలను వివరిస్తున్న హౌస్‌సర్జన్లు

రైల్వేకోడూరు

పోలీసు సేవల కొరకు 100

ఉల్లి పంటపై అవగాహన



సజ్జ పంటలను పరిశీలించి రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయశాఖాధిరి

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ఉల్లి పంటలో పచ్చని పరుగు, తామర పురుగు ఆశించినట్లు ఉందని వ్యవసాయశాఖాధికారి శ్రీరాములు రైతులకు సూచించారు. మండల పరిధిలోని కురుముట్లపల్లె గ్రామంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో వరి, సజ్జ ఉల్లి పంటను పరిశీలించారు. ఉల్లి పంటలో పురుగు ఉండడంతో కాడలోపలి భాగంలోకి పురుగు ప్రవేశించి పత్రహరితాన్ని తినేస్తుందన్నారు. ఫలితంగా కాడలు ముడుచుకునిపోతాయని రైతులకు సూచించారు. నివారణ కోసం 5 ఎంఎల్ వేపనూనె, అసిఫేట్ గ్రాం ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది శిరీష, రెడ్డిబాషా, రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

అమృతవారిపల్లె(ఓబులవారిపల్లె), న్యూస్‌టుడే : వర్షాకాలం ప్రారంభమవడంతో గ్రామాలలో దోమల బెడద ఎక్కువగా ఉందని, ప్రజలకు జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ముక్కావారిపల్లె ప్రాథమికారోగ్యకేంద్రం వైద్యులు ఇమ్రాన్ బాషా, రాజంపేట సబ్‌డివిజన్ మలేరియా అధికారి పి.జె.ఆర్. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, గన్యా, మెదడువాపు వ్యాధులు రాకుండా దోమల మందు, డీడీటీ సాధారణ పిచికారి చేయించారు. దోమలు వృద్ధి చెందకుండా దోమలార్వాను చంపడానికి 'అబేట్' రసాయనాన్ని నీటి కుంటలో కలపాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యకరర్తలు ఎన్.ఖాదర్‌వల్లి, బుజ్జి, అరుణకుమారి పాల్గొన్నారు.

ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి

జాగువారిపల్లె(పుల్లంపేట): మండల పరిధిలోని జాగువారిపల్లె ప్రాథమిక పాఠశాలలో ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు పంతులు ధైర్య సాహసాలు, దేశసేవ తదితర గుణగణాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

పుల్లంపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ షిజో మైఖేల్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆదర్శపాఠశాలలో 9,10, ఇంటర్ విద్యార్థుల తల్లిదండ్రులతో అధ్యాపకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తు పదో తరగతి, ఇంటర్ ఫలితాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ తరగతుల్లో మంచి మార్కులు సాధిస్తే భవితకు బంగారుబాటగా మారుతుందన్నారు. ఇక్కడ ఎలాంటి తప్పటడుగు వేసిన భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.

పల్లెనిద్రకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి విజయ్ కుమార్

పెనగలూరు: మండల పరిధిలో త్వరలో జరిగే పల్లె నిద్ర కార్యక్రమానికి అధికారులు సిద్ధం కావాలని ప్రత్యేకాధికారి కె.విజయ్‌కుమార్ సూచించారు. బుధవారం ఎంపీపీ ఇర్షాద్ బేగం అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిక చేసిన గ్రామంలో అధికారులంతా వెళ్లాల్సి ఉంటుందన్నారు. గ్రామాల వారీగా జరిగిన పురోగితి వివరాలు వెంట తీసుకురావాలని సూచించారు. తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో ప్రతాప్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలలు బంద్

ఓబులవారిపల్లె: కర్నూలులో ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డిపై కొందరు విద్యార్థి నాయకులు చేసినా దాడిని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆదేశాల మేరకు గురువారం ప్రైవేటు పాఠశాలల బంద్‌ను ప్రకటిస్తున్నట్లు శ్రీవాణి పాఠశాల, ముక్కావారిపల్లె మక్కాపాఠశాలల కరెస్పాండెంట్లు రాజశేఖర్, సత్యకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రార్థన సమయం..

విజ్ఞానమే లక్ష్యం

విద్యార్థినులకు దినచర్యతో కూడిన విజ్ఞానం | కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల ఆదర్శం



ఓబులవారిపల్లె కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

పేదరికం, కుటుంబ ఆర్థిక పరిస్థితులతో చదువుకు దూరమైన బాలికలకు ఆశ్రయం కల్పించి చదువుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు వారికి చదువుతోపాటు విజ్ఞానాన్నిసైతం పంచుతున్నాయి. ఉదయం ప్రార్థన సమయం నుంచి తరగతులు ముగిసే వరకు ప్రతి అంశం వారిలో విజ్ఞానం పెంపొందించే కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నాయి.ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు వేదికగా నిలుస్తున్నాయి. ఈ విద్యాలయాల్లో 800 మంది విద్యార్థినులు ఓవైపు చదువుకుంటూ, మరోపక్క విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థిలోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : పాఠశాల ప్రారంభానికి ముందు విద్యార్థినులు వారివారి గదుల నుంచి పాఠశాల ఆవరణానికి చేరుకుంటారు. ఒకరి వెనుక ఒకరు క్రమంగా క్రమశిక్షణతో నిలబడతారు. వందే మాతరం గీతం పాడిన అనంతరం విద్యార్థినులను తెలిసిన, తెలియని విషయాలపై చర్చిస్తారు. వీటితోపాటు ఒక సూక్తితోపాటు ప్రధాన సంఘటనలు తెలుసుకుంటారు. ప్రధానంగా 'ఈనాడుబు దినపత్రికలో ప్రచురితమైన రాష్ట్ర, జాతీయస్థాయి అంశాలు, స్థానికంగా మండల, జిల్లాకు చెందిన విషయాలు చదివి వినిపించడం ద్వారా సమాజం స్థితిగతులపై అవగాహన కల్పిస్తున్నారు.

ఆ రోజు ప్రాముఖ్యం

ప్రతి రోజుకు ఒక ప్రాముఖ్యం ఉంటుందని విద్యార్థినులకు వివరిస్తారు. గతంలో జరిగిన సంఘటనలను నుంచి మొదలుకుని జాతీయ నాయకులు, శాస్త్రవేత్తలు, ప్రముఖుల జయంతులు, వర్ధంతులు, ఆవిష్కరణలు, ఉద్యమాలు..ఇలా ఆ రోజు విశిష్టతపై ప్రత్యేకాధికారిణి, ఉపాధ్యాయులు విద్యార్థినులకు వివరిస్తారు. అంతేకాకుండా విద్యాలయంలోని విద్యార్థినుల పుట్టినరోజున అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తారు.

పోటీ పరీక్షల అంశాలపై చర్చ

పోటీ పరీక్షలకు అవసరమైన జనరల్ నాలెడ్జికి సంబంధించిన అంశాలు చర్చిస్తారు. ప్రధానంగా దినపత్రికల్లో వచ్చే క్రీడాంశాలను చదివి వినిపిస్తారు. ఇలా వార్తలు చదవడం, వినడం ద్వారా విద్యార్థినుల్లో సమకాలిన అంశాలపై అవగాహన పెరుగుతోంది. ప్రపంచ వింతలు, గ్రంథాలు, వాటి రచయితల, దేశ ప్రముఖులు తదితరాంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబడతారు. తెలియకుంటే సమాధానాలు చెప్పి అవగాహన కల్పిస్తారు.

వారంలో ఒకరోజు 'స్వచ్ఛభారత్'

మన పరసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలనే నినాదంతో 'స్వచ్ఛభారత్' కార్యక్రమంపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నారు. వారంలో ఒకరోజు విద్యార్థినులతో పాఠశాల పరిసరాల్లో 'స్వచ్ఛభారత్' కార్యక్రమం చేపడుతున్నారు. ప్రతిరోజు విద్యార్థినులు శుభ్రంగా తయారయ్యేలా వారికి అవగాహన కల్పిస్తున్నారు. భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం , ఉండే గదులను, భోజనం చేసే ప్రాంతంలో శుభ్రంగా ఉంచుకోవాలని నిత్యం వారికి అవగాహన కల్పిస్తున్నారు.



ప్రార్థన సమయంలో దినత్రికలోని అంశాలు చదివి వినిపిస్తున్న విద్యార్థిని

నల్లబల్లపై ఆరోజు విశేషం

విద్యాలయంలోని నల్లబల్లపై ఆరోజు విశిష్టతను విద్యార్థినులతోనే రాయిస్తారు. అంతేకాకుండా రాజకీయాలకు సంబంధించిన ఆంశం, విజ్ఞానానికి చెందిన అంశంతోపాటు ఆరోజు దినపత్రికల్లో వచ్చిన ప్రధాన వార్తలు, వింతలు, విశేషాలను రాస్తారు, తెలుగు, ఆంగ్లమధ్యమాల్లో పలు విషయాలు నమోదు చేస్తారు. వీటిని విద్యార్థినులు చూడడం, చదవడం ద్వారా విద్యార్థినుల విజ్ఞానానికి వేదికగా నిలుస్తోంది.

'ఈనాడు' దినపత్రికలోని అంశాలపై అవగాహన



ప్రతి రోజు 'ఈనాడు' దినపత్రికలో ప్రముఖంగా ప్రచురితమైన అంశాలను రోజుకొక విద్యార్థితో చదివి వినిపిస్తారు. వీటితోపాటు వింతలు, విశేషాలు, స్ఫూర్తిదాయక కథనాలు వినిపిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషలో రోజుకు కొన్ని కొత్త పదాలు నేర్పుతారు. **-పి.శైజల, ఎ.వసుంధర, విద్యార్థినులు**

విజ్ఞానం పెంపొందించేందుకు దోహదం



విద్యార్థినులకు విజ్ఞానం పెంపొందించే విధంగా ప్రార్థన సమయంలో వివిధ ప్రాధాన్య అంశాలు వివరిస్తున్నాం. ప్రతిరోజు దినపత్రికల్లో వచ్చిన ప్రధాన అంశం చదివి వినిపించడంతోపాటు 'స్వచ్ఛభారత్' కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నాం. **-ఎం.రేవతి,ఉపాధ్యాయురాలు**

రాష్ట్ర,జాతీయస్థాయి అంశాలు తెలియజేస్తున్నాం



ప్రతిరోజు దినపత్రికల్లోని ప్రధాన, రాష్ట్ర, జాతీయ స్థాయిలోని ప్రధాన అంశాలను తెలియజేస్తున్నాం. వీటితో పాటు ఒక సూక్తి, నీతికథ, దానిసారాంశం వివరిస్తున్నాం. ఆంగ్లమాధ్యమంపై పట్టు సాధించేవిధంగా వివిధ అంశాలను చెబుతున్నాం. **-డి.వరలక్ష్మీ, ప్రత్యేకాధికారిణి, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, చిన్నఓరంపాడు**

ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : స్వాతంత్ర్యోద్యమకారులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని బుధవారం ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రకాశం చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అబ్బిగారి వేణుగోపాల్‌స్వామి మాట్లాడుతూ ప్రకాశం పంతులు ఆంధ్ర కేసరి అనే బిరుదు పొందారన్నారు. వారి ప్రకాశం పంటలు 146వ జయంతిని పురస్కరించుకుని ఆ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో రామలింగరాజు, సుధాకర్, క్రిష్ణ, రాజానాయక్ పాల్గొన్నారు.

చిట్వేలి: దేశసేవలో పునీతులైన.. స్వాతంత్ర్య కోసం తమ జీవితాలను త్యాగం చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు మార్గం ఆచరణీయం... అనుసరణీయమని సాయివికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రెడ్డెయ్య పేర్కొన్నారు. బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో కలసి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

నల్లపురెడ్డిపల్లి(పెనగలూరు): మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళి అర్పించారు. వ్యాస రచనలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సీవీ రమణయ్య శెట్టి, సత్యనారాయణ, పీసీ చౌదరి, శ్రీనివాసరాజు, ధర్మరాజు, గంగాధర్ బాబు, తులసీరామ్ పాల్గొన్నారు.



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటంకు పూటమాల వేసిన అనంతరం వేదికపై ప్రసంగిస్తున్న విద్యార్థి



టంగుటూరి ప్రకాశం పంతుల చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు

నేడు సిరివరంలో రెవెన్యూ గ్రామసభ

పెనగలూరు,న్యూస్‌టుడే: మండల పరిధిలోని సిరివరం, తిరుణంపల్లి రెవెన్యూ గ్రామాలలో గురువారం రైతుల భూసమస్యలపై గ్రామసభలు జరుగుతాయని తహసీల్దార్ శిరీష తెలిపారు. భూసమస్యలపై రైతులు రాతపూర్వకంగా తమ సమస్యలు తెలపాలని సూచించారు. గ్రామాలలో భూ సమస్యలు పరిష్కరించడానికే రైతు సేవలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కళాశాల జీవితం.. ఓ మధురజ్ఞాపకం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ప్రతిమనిషికి తన విద్యార్థి దశ అందులో కళాశాల జీవితం ఎంతో మధురానుభూతులను కలిగిస్తాయని సీఐ సాయినాథ్ పేర్కొన్నారు. పట్టణంలోని సాయిడిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి సీఐ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. క్రమశిక్షణ కలిగిన చదువు విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందన్నారు. కేవలం పుస్తకాల్లోని విషయాలను మాత్రమే కాకుండా సామాజిక, మానవీయ అంశాలను కూడా తెలుసుకోవాలన్నారు. కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులను సోదరభావంతో చూడాలన్నారు. ర్యాగింగ్‌వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని చెప్పారు. స్టేట్‌బ్యాంక్ శాఖ మేనేజరు వెంకటేశ్వరప్రసాద్, ప్రభుత్వ జూనియర్‌కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, కళాశాల డైరెక్టర్లు శ్రీనివాసులు, చెంగల్రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ సాయినాథ్
హాజరైన విద్యార్థులు

కాలిబాటలతో అధిక దిగుబడి

గారాలమడుగు(పుల్లంపేట), న్యూస్‌టుడే: వరిసాగులో కాలిబాటలతో అధిక దిగుబడి పొందవచ్చని ఏవో చైతన్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గారాలమడుగు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి స్వభావాన్ని తెలుసుకొనేందుకు భూసారపరీక్షలు తప్పకుండా నిర్వహించాలన్నారు. వచ్చిన ఫలితాన్ని బట్టి పంటలను ఎన్నుకోవాలన్నారు. దీంతో మంచి దిగుబడి సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఏఈవో రోజా, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధనా మహోత్సవాలు

రైల్వేకోడూరు: పట్టణంలోని భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి దేవాలయంలో 16వ ఆరాధనా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 24న వెంకయ్యస్వామి మహాసమాధి చెందారు. ఈ విశేషాన్ని పురస్కరించుకుని ఈనెల 22నుంచి మూడురోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ అధ్యక్షుడు కారుమంచి చంద్రయ్య, కోశాధికారి గౌనూతల ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం వేకువఝామునే స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి

వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం

పెనగలూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పెనగలూరు ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి కల్యాణం బుధవారం వైభవంగా జరిగింది. వేంకటేశ్వర స్వామి ఆలయ 4వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాతలు నాగిరెడ్డిపల్లి వాస్తవ్యులు దివంగత పెనగలూరు శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు కల్యాణం నిర్వహించారు. వేద పండితులు పమిడి కాలువ చెంచు సుబ్బనరసయ్య, చంద్ర శేఖర్ మంత్రోచ్ఛరణలతో కల్యాణం నిర్వహించారు. పెనగలూరు లక్షుమ్మ, సురేంద్రా రెడ్డి, కీర్తిని, రాధిక, రమణా రెడ్డి, ఎంపీటీసీ కొత్త బాలకృష్ణ, నాగినేని మురళీకృష్ణ నాయుడు, జయరామయ్య పాల్గొన్నారు.


ఉత్సవమూర్తులకు కల్యాణం

మట్టి గణపతి విగ్రహాలనే పూజిద్దాం



మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్న నరసింహారెడ్డి... పోళ్లోపల్లె విద్యార్థులు తయారుచేసిన మట్టి గణపతి ప్రతిమలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వినాయక చవితి పర్వదినం సందర్భంగా రంగులు, రసాయనాలు, ప్లాస్టర్‌ఆఫ్‌ప్యారిస్‌తో చేసిన ప్రతిమలను వినియోగిస్తే పర్యావరణం పాడవుతుందని విక్టరీ ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ నరసింహారెడ్డి, ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మట్టి ప్రతిమల తయారీ, వాటి ప్రాధాన్యతను వివరించారు. పిల్లలతో గణపతి విగ్రహాలను తయారుచేయించారు. పండుగలన్నీ పర్యావరణహితంగా ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలియజేశారు.

చిట్వేలి, న్యూస్‌టుడే: కాలుష్యరహిత ప్రపంచాన్ని సృష్టించుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపైనా ఉందని వేమన సాహిత్య వేదిక అధ్యక్షుడు నువ్వుల అశోక్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మట్టివినాయకుల ప్రతిమలను పూజించాలనే ప్రచార సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యావరణం, ప్రకృతిని వినాశనం కలిగించే రసాయనాలు, రంగులతో తయారు చేసిన, అలంకరించిన గణపతి విగ్రహాలను పూర్తిగా త్యజించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ సమితి, వేమన సాహిత్యవేదికల ఆధ్వర్యంలో రేపు మట్టి విగ్రహాల ఊరేగింపు, ఉచిత పంపిణీ కార్యక్రమం ఉందన్నారు. పర్యావరణ ప్రేమికులు పాల్గొనాలని సూచించారు.

చిట్వేలి, న్యూస్‌టుడే: నేటి విద్యార్థులే రేపటి పౌరులు - నేటి విద్యార్థుల ఆలోచనలే రేపు సమాజానికి దిశా నిర్దేశం చేస్తాయనని పోళ్లోపల్లె తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడు కందల హరినాథ్ పేర్కొన్నారు. బుధవారం మట్టి విగ్రహాలతోనే పండుగ చేసుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలనే ధ్యేయంతో పోళ్లోపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేశారు. వీటిని సాధారణ రంగులతో అలంకరించి ఆదర్శంగా నిలిచారు. పాఠశాలలోని విద్యార్థులందరూ ఎవరికి వారు సొంతంగా గణనాథుని విగ్రహాలను మట్టితో తయారు చేసుకొని వారి ఇళ్లలో పండుగనాడు ప్రతిష్ఠించి పూజించనున్నామని చెప్పారు. ఇలాంటి గొప్ప ఆలోచనలతో పదిమందికి ఆదర్శంగా నిలవడం పాఠశాలకు గర్వకారణమన్నారు.

రైతే దేశానికి వెన్నెముక

పుల్లంపేట, న్యూస్‌టుడే: రైతు దేశానికి వెన్నెముకలాంటివాడని ఏపీడీ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెలుగు, ఉపాధి సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటసంజీవని కుంటలు, వర్మీకంపోస్టు, పండ్లతోటల పెంపకంపై అవగాహన కల్పించాలన్నారు. నేడు నాటిన పండ్లతోటలు భావితరానికి ఆధారంగా మారుతాయన్నారు. గతంలో పెద్దలు నాటి పండ్లతోటలే నేడు మనకు ఫలాలను ఇస్తున్నాయన్నారు. వర్మీకంపోస్టు ద్వారా ఎలాంటి లాభాలు ఆర్జించవచ్చునో అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీవో చంద్రకళ, వెలుగు సీసీ, ఉపాధి సాంకేతిక, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లెలో వైద్యశిబిరం

ఉప్పరపల్లె(పుల్లంపేట), న్యూస్‌టుడే: మండల పరిధిలోని రంగంపల్లె పంచాయతీ ఆర్. ఉప్పరపల్లెలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించినట్లు ప్రాథమిక వైద్యాధికారి దేవేంద్రరెడ్డి పేర్కొన్నారు. జ్వరాలతో బాధపడుతున్నారని అందిన సమాచారం మేరకు వైద్యశిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో 50 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పడుతున్న వర్షాలతో వాతావరణంలో మార్పు వస్తున్నాయని, దీంతో దోమల వ్యాప్తి జరుగుతుందన్నారు. దోమతెరలను వాడకంతో కొంతమేర నివారించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కృష్ణమోహన్, మలేరియ సబ్‌యూనిట్ అధికారి, పర్యవేక్షకురాలు నాగవల్లి, సిబ్బంది పాల్గొన్నారు

మట్కా మహమ్మారిని తరిమేయండి

చిట్వేలి, న్యూస్‌టుడే: రోజంతా కష్టపడి పనిచేసి సంపాదించుకున్న సొమ్మును అత్యాశతో మట్కాఆటలో పెట్టి అమాయకులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎస్సై డాక్టర్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం చిట్వేలి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఉదయం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌తో కలిసి మట్కా వ్యతిరేక ఉద్యమాన్ని ఎస్సై ప్రారంభించారు. తరువాత పాఠశాల నుంచి పాతబస్టాండు వరకు విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు.

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ముంబై కేంద్రంగా నిర్వహించే మట్కా అనే జూదం దేశంలోని మారుమూల గ్రామాల ప్రజల జీవితాలతోనూ ఆటలాడుతోందని సీఐ సాయినాథ్ పేర్కొన్నారు. పరివర్తన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన ఎస్సై వెంకటేశ్వర్లుతో కలసి స్థానిక ఎస్వీ, నారాయణ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు జూదాలు - వాటి పర్యవసానాలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థి దశనుంచే జూదాలు, వ్యసనాలపై అవగాహన కల్పించుకుంటే యువకులు సమాజాన్ని మార్చగలుగుతారని ఆయన తెలియజేశారు.



మట్కాకు వ్యతిరేకంగా విద్యార్థులతో మానవహారాన్ని ఏర్పాటు చేసిన ఎస్సై డాక్టర్‌నాయక్... వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న సీఐ సాయినాథ్

రేపు వినాయక చవితి, వచ్చేనెల 2న బక్రీదు పర్వదినాలు ఉండడంతో మండలపరిధిలో ఎక్కడా గోవులు, ఇతర పెద్ద జంతువుల మాంసం విక్రయించకూడదని ఎస్సై వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

రైల్వేగేట్లవద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రైల్వేగేట్లవద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నందలూరు శాఖ అధ్యక్షుడు పరమేశ్వరరాజు ఆధ్వర్యంలో కార్మికులు పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద బుధవారం నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న కొండగూడు - గూడూరు మధ్య రైల్వేగేటువద్ద విధులు నిర్వహిస్తున్న గేట్‌మెన్ చంద్రమౌళి రైలు వస్తుండడంతో గేటు వేశాడన్నారు. ఈ విషయంపై స్థానికులు కొందరు ఆగ్రహించి అతడిపై దాడిచేశారని చెప్పారు. పోలీసులు కేసు నమోదుచేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఇటు రైల్వేశాఖ నుంచి కూడా స్పందన లేదన్నారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతంకాకుండా ప్రతి గేటువద్ద సీసీ కెమెరాలను ఏర్పాటుచేయాలని, రైల్వేకార్మికులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. శివకుమార్, సాగర్, ఉపేంద్ర, చంద్రశేఖర్, ధనుంజయ మురళీధర్ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న రైల్వేకార్మికులు

అమిత్‌షా పర్యటన విజయవంతానికి పిలుపు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సమాజంలో వెనుకబడిన కులాలవారిని భాజపావైపు ఆకర్షితులను చేయడం, వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడంలో భాగంగా ఈనెల 28, 29, 30వ తేదీలలో భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా విజయవాడలో పర్యటిస్తారని ఆపార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జల్లి మధుసూదన్ పేర్కొన్నారు. స్థానిక శ్రీ వెంకయ్యస్వామి దేవాలయంవద్ద బుధవారం ఆయన ఈమేరకు ప్రచారపత్రాలను విడుదలచేశారు. జనసమీకరణలో భాగంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు చెప్పారు. ప్రధానకార్యదర్శి రాచూరి రాధాకృష్ణ, కోశాధికారి శివప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.


పాఠశాల భవనం ప్రారంభం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని జడ్పీటీసీ రమణ, ఎంపీపీ వెంకటేశ్వరరాజు, మండల ఉపాధ్యక్షులు గునిపాటి చెన్నరాయుడు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని చెంచువారిపల్లె హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో అదనంగా సర్వశిక్షాభియాన్ నిధులు రూ. 6.50 లక్షలతో ఏర్పాటు చేసిన భవనాన్ని బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఎం. పద్మజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా పెరిగిందని పేర్కొన్నారు. తెదేపా నాయకులు పనేంద్ర, అనుమలగుండ చంద్రమోహన్, కల్లాచలపతి, చిన్నయ్య పాల్గొన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవానికి పోటీలు

యోవేవి (కడప, న్యూస్‌టుడే): ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం దీని అనుబంధ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు యోవేవి లలితకళల విభాగం సహాయాచార్యులు మృత్యుంజయరావు తెలిపారు. జిల్లావ్యాప్తంగా జరగబోయే ఈ పోటీలకు కో-ఆర్డినేటరుగా తనను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోస్టర్ పెయింటింగ్, క్విజ్, పర్యాటక రంగంకు సంబంధించిన అంశాలపై పత్ర సమర్పణ (పేపర్ ప్రజంటేషన్), కడప జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పూర్తి సమాచారం ఆయా కళాశాలల ప్రిన్సిపళ్ల దగ్గర ఉంటుందని తెలిపారు. మొదటి దశ పోటీలు ఆయా కళాశాలల్లో, రెండో దశ పోటీలు యోవేవిలో సెప్టెంబరు 6, 7 తేదీలలో జరుగుతాయన్నారు. రెండో దశలో ఎంపికైన విద్యార్థులు, శ్రీ కృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాలొనాల్సి ఉంటుందని తెలిపారు. సెప్టెంబరు 27వ తేదీన విజయవాడలో జరగబోయే ప్రపంచ పర్యాటక దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీద బహుమతి ప్రదానం జరుగుతుందన్నారు.

మీల్‌మేకర్ వినాయకుడు



అనంత పద్మనాభస్వామి రూపంలో తయారు చేస్తున్న వినాయక విగ్రహం

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): వినాయక విగ్రహాలను అందరు తయారు చేస్తారు.. కానీ అందరిలోనూ వినూత్నంగా కనిపించాలని అతని ఉద్దేశం. గత ఏడేళ్ల నుంచి ఒక్కో ఏడాది ఒక్కో రూపంలో వినాయక విగ్రహాలు తయారు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. తన సొంత ఖర్చులతో విగ్రహాన్ని తయారు చేస్తాడు. ఈ ఏడాది అనంత పద్మనాభస్వామి రూపంలో విగ్రహాన్ని తయారు చేశాడు. పండగ రోజున ప్రజల దర్శనార్థం ఉంచుతారు. కడప ఊరగాయల వీధికి చెందిన వంకధార రాము డిగ్రీ వరకు చదువుకున్నాడు. హోల్‌సేల్ వ్యాపారం చేస్తూ జీవించేవాడు. ప్రతి ఏడాది వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తయారు చేస్తారు. కానీ అందరి కంటే వినూత్నగా విగ్రహాన్ని తయారు చేయాలని ఆలోచన తట్టింది. వెంటనే

అనంత పద్మనాభ స్వామిగా దర్శనం

ఆలోచనను అమలు పరిచాడు. 2011లో దూది గణపతి, 2012లో సిమ్‌కార్డుల గణపతి, 2013లో లడ్డు, 2014లో స్పాంజ్, 2015లో పూలు, 2016లో వడియాలు, 2017లో మిల్ మేకర్ అనే వస్తువుతో తయారు చేశారు. 15 అడుగులు ఉంది.

❖ మీల్ మేకర్‌తో తయారు చేసేందుకు మూడు నెలల సమయం పట్టింది. 100 కిలోల మిల్ మేకర్, 8 కిలోల మైదా, 120 కిలోల పేపర్లు, 80 కట్టల వెదురుతో విగ్రహాన్ని తయారు చేశారు.

పర్యావరణం హితంగా..



పర్యావరణ పరిరక్షణ కోసం ఏడేళ్ల నుంచి వినూత్న రీతిలో విగ్రహాలను తయారు చేస్తున్నాను. నేను తయారు చేస్తున్న విగ్రహాల వలన పర్యావరణానికి ఎలాంటి ఆటంకం ఉండదు. సులువుగా నీటిలో కలసిపోతాయి. వినూత్నగా విగ్రహాలను తయారు చేయాలనే ఉద్దేశంతో ఏడేళ్ల నుంచి తయారు చేస్తున్నాను. ఈ ఏడాది అనంత పద్మనాభస్వామి రూపంలో తయారు చేశాను. దీనికి మూడు నెలల సమయం పట్టింది. రూ.80 వేలు ఖర్చు అయింది. **- వంకధార రాము, కడప**

నిస్వార్థ సేవకు ప్రతిరూపం ప్రకాశం పంతులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: నిస్వార్థ సేవకు నిలువుటద్దం టంగుటూరి ప్రకాశం పంతులని శాసనమండలి సభ్యుడు కత్తి నర్సింహారెడ్డి, కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని మీ కోసం హాలులో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైమన్ కమిషన్ సమయంలో బ్రిటీష్ వాళ్లకు ఎదురుగా నిలబడి ధైర్యంగా నిలబడ్డ ధైర్యశాలన్నారు. అనేక కష్టాలను ఓర్చి ఉన్నత విద్యను అభ్యసించి జాతీయ ఉద్యమంలో కీలకంగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తని శ్లాఘించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి నరసింహారావు మాట్లాడుతూ.. భావితరాలకు ప్రకాశం పంతులు జీవితం ఆదర్శప్రాయమన్నారు. సమాజం కోసం తన సంపదనంతా పేదలకు ఖర్చు చేసిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. అంతకు ముందు ఆంధ్రకేసరి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో సీపీవో తిప్పేస్వామి, ఆర్డీవో చిన్నరాముడు, కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, పశుసంవర్ధకశాఖ జేడీ జయకుమార్, డీటీసీ బసిరెడ్డి, డీపీవో సుబ్రమణ్యం, సీఈవో మమత, పీడీ రామచంద్రారెడ్డి,విజయకుమార్, ఈడీలు రామచంద్రారెడ్డి, శ్రీలక్ష్మి, తదితర అధికారులు పాల్గొన్నారు.

గణనాథుని సేవకు భారీ వేదికలు

రేపటి నుంచి వాడవాడలా ఉత్సవ సంబరాలు ☆ ఎల్లెడలా మట్టి వినాయకుల వైపు భక్తులు



కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఒకటో పట్టణ పోలీసు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమలు



ఆర్తీ హోమ్ విద్యార్థులు మట్టితో చేసిన వినాయక స్వరూపాన్ని కలెక్టరుకు ఇస్తున్న దృశ్యం

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే: నాయకులకు నాయకుడు. . విఘ్నాలను తొలగించి విజయాలు అందించే శుభ స్వరూపుడు. తన ఆకారంతో అజాండమును మురిపించువాడు. ఆది దంపతుల ప్రియసుతుడు. ప్రమధగణముల నేత.. తెల్లని వస్త్రములచే ప్రకాశించు ప్రణవ స్వరూపుడు. చదువుల తల్లి ఆశీస్సులు పొంది చిన్నారులకు సరస్వతీ మాత ఆశీస్సులు అందించు విఘ్నేశ్వర స్వామి పూజలకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా నగరాల్లో, గ్రామాల్లో, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలపై స్వామి ప్రతిష్ఠను నిర్వాహకులు చేపట్టనున్నారు. స్వామి ప్రతిష్ఠ, ఉత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు ఉదయం సాయంత్ర కాలాల్లో నిర్వహించనున్నారు. ప్రతిష్ఠ నుంచి, నిమజ్జనం వరకు రాత్రి వేళల్లో వేదికల చెంత సంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. స్వామి దర్శనం భక్తులకు విఘ్నాల పరిహరణ, విజయాల పరంపర, ఉన్నత విద్యార్జన కలిగించనుంది

భారీ వేదికలు: నగరంలో ప్రతి ఏడాది గణేశ్ ఉత్సవాలను ఒక స్థాయిలో నిర్వహించేందుకు కొందరు నిర్వాహకులు ప్రత్యేక వేదికలు సిద్ధం చేస్తున్నారు. కడప ఎన్జీవో కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర అతి పెద్ద వేదికను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అలాగే కడప చిన్నచౌకు ఆంజనేయస్వామి ఆలయం వద్ద గుడిని తలపించేలా వేదికను నిర్వాహకులు తీర్చుతున్నారు. కడప ఏడురోడ్లు, ఆర్టీసీ బస్టాండు, రవీంద్రనగర్ , అల్మాస్ పేట, శంకరాపురం, విజయదుర్గా కాలనీల్లో స్వామి ప్రతిష్ఠకై ప్రత్యేక వేదికలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. శుక్రవారం నుంచి నిమజ్జనం వరకు వీధులకు ఉత్సవ శోభ రానుంది.

పూజనీయుడు మట్టి వినాయకుడే: పండుగ సంబరం, పూజ, ప్రజారోగ్యం ఫలించేది మట్టి వినాయక స్వామి పూజతోనే అన్న ఆర్యుల మాట అక్షర సత్యం అవుతోంది. స్వచ్ఛంద సంస్థలు, చైతన్యవంతులు, పర్యావరణ హితులు మట్టి వినాయకుని ఆరాధించడంలో ఉన్న పరమార్థాన్ని తెలిపారు. అంతేగాక పలుచోట్ల ఉచితంగా, కొన్ని చోట్ల నామమాత్ర ధరకు మట్టి వినాయక ప్రతిమలను పూజకోసం వారు అందిస్తున్నారు. దీంతో భక్తులు మట్టి వినాయక ప్రతిమలతో పూజలకు సిద్ధకావడం తో సర్వత్రాహర్షం వ్యక్తం అవుతోంది. కడప ఒకటవ పట్టణ రక్షకభట కార్యాలయం ప్రాంగణంలో వాతావరణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నామమాత్ర ధరతో విగ్రహాలను అందించనుంది. కడప ఆర్తీ హోం ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలో చిన్నారులు ప్రధానోపాధ్యాయురాలు నాన్సీ, ఉపాధ్యాయుడు ఓబులేశు, విదేశీ వాలంటీర్ల పర్యవేక్షణలో మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. జిల్లా కలెక్టరు బాబూరావు నాయుడుకు విద్యార్థులు మట్టి విగ్రహాన్ని పూజకు అందించి తమ చైతన్యాన్ని చాటుకున్నారు. తాము తయారుచేసిన విగ్రహాలను పలు కార్యాలయాలకు ఉచితంగా అందివ్వనున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

ఆధార్‌ను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేయాలి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఖాతాదారులు తమ ఆధార్ నంబరును, పాన్‌కార్డు నంబరును, ఫోన్ నంబరును తమ బ్యాంకు ఖాతాలలో పొందుపరచుకోవాలని భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రాంతీయ కార్యనిర్వాహణ అధికారి (కడప-1) సందీప్ నంబియార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది ఖాతాదారులకు మరింత వేగవంతమైన సౌకర్యవంతమైన, సులభమైన సేవలను అందించడానికి తోడ్పడుతుందని తెలిపారు. తమ ఖాతాలను ఖాతాదారులు వారంలోపు అప్‌డేట్ చేసుకోవాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, యోవేవి మధ్య అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలతో యోవేవి అధికారులు

యోవేవి (కడప, న్యూస్‌టుడే): ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానంతోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎ.రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ యోవేవి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యోవేవి కుల సచివులు ఆచార్య కె.చంద్రయ్య, ఏపీఎస్ఎస్‌డీసీ కడప జిల్లా మేనేజరు వీసీ.సంపత్‌కుమార్ ఒప్పంద పత్రాలలో సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం విద్యార్థులకు అవగాహన నైపుణ్యాలు పెంపొందించేందుకు ఏపీఎస్ఎస్‌డీసీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని యోవేవి ఉపకులపతి రామచంద్రారెడ్డి తెలిపారు. దీని ద్వారా విశ్వవిద్యాలయానికి 90 ల్యాప్‌ట్యాప్‌లు, 90 ట్యాబ్‌లు, 6 ఎల్ఈడీ టీవీలు, రెండు సోలార్ పవర్ సిస్టంలు, మూడు ప్రింటర్లు ఇచ్చారని తెలిపారు. వీటితో విశ్వవిద్యాలయంలో మూడు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఉపకులపతి తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం అనంతరం ఆయా నైపుణ్యాలు అవసరమైన సంస్థలో విద్యార్థులకు ఉద్యోగవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళాలను ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఏర్పాటవుతున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉద్యోగవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో ఎక్కువ ఉద్యోగవకాశాలు ఉత్పన్నమయ్యే రంగాలను ఎంచుకొని వాటికి సన్నద్ధం కావాలని తెలిపారు. యోవేవి నైపుణ్యాభివృద్ధి కేంద్ర సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా యోవేవి విద్యార్థులకు కంప్యూటర్, కమ్యూనికేషన్ ఇతర రంగాల్లో ఆధునిక సాంకేతికతను నైపుణ్యాన్ని అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

వేడుకగా కోదండరాముడి పవిత్రోత్సవాలు



గోపురానికి పవిత్ర మాలను కడుతున్న అర్చకుడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఏకశిలా నగరిలో కొలువైన కోదండ రామాల యంలో బుధవారం పవిత్రోత్సవాలు వేడుకగా జరిగాయి. ఆలయ పర్యవేక్ష కుడు కేవీ లక్ష్మీనాగరాజు పర్యవేక్ష ణలో జగదభిరాముడికి పవిత్ర మాల లను శాస్త్రోక్తంగా సమర్పించారు. విశ్వక్సేన ఆరాధన, వార తోరణ, కుంభ ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, పవిత్ర దేవతహోమం, పరివార ప్రాయచిత్తం, చతుర్వేద స్వస్తి, లఘు పూర్ణాహుతి పూజలు జరిగాయి. సీతారామలక్ష్మణుల మూల, ఉత్సవమూర్తులను పూలమాలతో అలంకరించారు. ద్వార పాలకులు, బలిపీఠం, ధ్వజ స్తంభం, గర్భగుడి గోపురానికి మాలలను కట్టించారు. ఆల యానికి వచ్చిన భక్తులు రఘురాముడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అన్న మాచార్య ప్రాజెక్టు కళాకా రులు ఆలపించిన సంకీర్తనలు, వినిపించిన హరికథ ఆకట్టుకు న్నాయి. ఇక్కడికి విచ్చేసిన భక్తాదులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

వివాహిత ఆత్మహత్య

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: మండలంలోని బి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఎం.వరలక్ష్మి(35) విషద్రావణం తాగి చికిత్సపొందుతూ కడప రిమ్స్‌లో బుధవారం మృతిచెందింది. ఈమె భర్త, మరికొందరి చిత్రహింసల కార ణంగానే తన కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తండ్రి చిన్న ఓబులేసు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్‌ఐ సంజీవరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన అందించిన వివ రాలు ఇలా ఉన్నాయి.. వరలక్ష్మి భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉండడంతో నిత్యం ఇంటిలో ఘర్షణలు జరిగేవి. దీంతో ఆమె భర్త మరో ఐదుమందితో కలిసి వరలక్ష్మిని చిత్రహింసలకు గురిచేశాడు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె ఈనెల 11న విషపుద్రావణం తాగింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఆమె మృతిచెందినట్లు ఎస్‌ఐ చెప్పారు.

టీకా వికటించి చిన్నారి మృతి?

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : మండలంలోని తాళ్లమాపురం గ్రామానికి చెందిన బండి శివనాగిరెడ్డి, ఓబులమ్మకు చెందిన మూడు నెలల బాలుడు బుధవారం మృతి చెందాడు. బాలుడి తల్లిదండ్రుల వివరాల ప్రకారం మూడు నెలల క్రితం వారికి ఇద్దరు కవల పిల్లలు పుట్టారు. బుధవారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వ్యాక్సిన్(నెల సూది)ని వైద్య సిబ్బంది వేశారు. ఒక గంట తర్వాత ఆ బాలుడు మృతి చెందడంతో వ్యాక్సిన్ వేయడం వల్లే తమ కుమారుడు చని పోయారని వారు ఆరోపించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ వెంకట శ్రీనివాస్ మృతి చెందిన బాలుడి ఇంటికి వెళ్లారు. మీ పిల్లవాడికి సూది వేశాక ఆరు మంది పిల్లలకు వేశామని, అయినా వారికి ఏమీ కాలేదని వైద్యుడు వారితో చెప్పారు. ఈ సందర్భంగా తాము వేసిన మందు వల్ల మాత్రం పిల్లవాడు చనిపోలేదని వైద్యుడు వివరణ ఇచ్చారు. ప్రతిరోజూ జరిగే కార్యక్ర మంలో భాగంగానే పిల్లలకు వ్యాక్సిన్(మందు)ను వేశామన్నారు.



మృతి చెందిన బాలుడు

సౌర విద్యుత్తు పనులను అడ్డుకోవద్దు



రైతులతో చర్చిస్తున్న ఆర్డీవో చిన్నరాముడు, సీఐ పుల్లయ్య

తూముకుంట(గాలివీడు) న్యూస్‌టుడే: జిల్లా సరిహద్దులో జరుగుతున్న సౌర విద్యుత్తు ప్లాంటు పనులను అడ్డుకోవద్దని కడప ఆర్డీవో కడప చిన్నరాముడు పేర్కొ న్నారు. మండల పరిధిలోని తూముకుంటలో జరుగుతున్న సౌర పనులను బుధవారం భూబాధిత రైతులు అడ్డుకు న్నారు. విషయం ఆర్డీవోకు చేరవేయడంతో ఆయనతో పాటు లక్కిరెడ్డిపల్లి సీఐ పుల్లయ్య సంఘటనా ప్రాంతానికి చేరుకుని రైతులతో చర్చిం చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డారు. భూములు కోల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందిస్తామ న్నారు. పనులను అడ్డుకోవడం తగద న్నారు. ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి భూముల వివరాలతో పాటు ధ్రువీకరణ పత్రాలు సేకరిస్తున్నామన్నారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. కార్య క్రమంలో తహసీల్దారు పి.భవాని, ఆర్ఐ వినీత్‌కుమార్‌రెడ్డి, సర్వేయర్ బాలాజీ, స్థానికులు మాజీ మాజీ సర్పంచి వీరభ ద్రనాయుడు, రాంమోహన్‌నాయుడు, కదిరిరెడ్డినాయుడు, కడుముల ఆంజనే యరెడ్డి పాల్గొన్నారు.

వక్కిలేరు.. వాటాలేసేశారు

(మొదటిపేజీ తరువాయి) సొంతం చేసుకున్నారు. రెండు వైపులా పూడ్చివేసి ఇలా సాగు చేస్తున్న పరిస్థితి క్షేత్రస్థాయిలో కనిపిస్తోంది. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నోరె ళ్లబెట్టి చూస్తున్నారు. కళ్లముందే ఆక్రమణలు కనిపిస్తున్నా వారు మాత్రం పట్టించుకోవడం లేదు. కలెక్టర్ స్థాయిలోనే స్పందించి విచారించాలన్న ఆదేశాలు వచ్చినా ఫలితం శూన్యం. రెండేళ్లుగా ఇక్కడ విచారణ మొక్కుబడిగానే మారింది. ఆక్రమణలే జరగలేదంటూ బుకాయించడం ఓ ఎత్తయితే.. అంతా బాగుందంటూ నివేదించడం వారికే చెల్లింది. పాగా వేసిన ప్రైవేటు వ్యక్తుల్లో కొందరికి రాజకీయ పెద్దల అండదండలు పుష్కలంగా ఉండటంతో కిమ్మనకుండా ఉంటున్నారని భావిస్తున్నారు.

కాసుల కక్కుర్తి : గతంలోని కొందరు అధికారులు, సిబ్బంది కాసులకు కక్కుర్తి పడటంతో సమస్య ఏర్పడింది. ఫలితం.. ఆక్రమణల తాలూకా ఆనవాళ్లు వెలుగుచూడలేదు. ప్రస్తుతం జిల్లా ఉన్నతాధికారులకు పలు సందర్భాల్లో ఫిర్యా దులు అందడం.. విచారణకు ఆదేశించిన క్రమంలో ఇప్పుడూ మొక్కుబడిగానే సర్వే జరుగుతోంది. ఇప్పటికైనా ఆక్రమణదా రుల భరతం పడతారా? లేక పాత పాటే పాడుతూ ఫైలు మూసేస్తారా?.. వేచి చూడాల్సి ఉంది. ఈ విషయమై ఖాజీ పేట తహసీల్దార్ శివరామయ్యను 'ఈనాడు' వివరణ కోరగా. . ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపడుతు న్నట్లు చెప్పారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో చేస్తున్నారని.. త్వర లోనే అన్ని వివరాలు వెల్లడవుతాయని స్పష్టం చేశారు.



క్రమేణా కుంచించుకు పోతోందిలా...

గండి అంజన్న ఆదాయం లెక్కింపు



చక్రాయపేట, న్యూస్‌టుడే : గండి వీరాంజనేయస్వామి దేవ స్థానం శ్రావణమాస హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం సహాయ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఛైర్మన్ వడ్డకంట రాజా రావు, ఆలయ ప్రధాన అర్చకుడు కేసరిస్వామి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టారు. ఆలయ సిబ్బంది తెలిపిన మేరకు గత 30 రోజులకు హుండీ ఆదాయం రూ. 31,37,793, టికెట్ల రాబడి రూ.32,53,175, లడ్డూ ప్రసాదాల రాబడి రూ.32,00,000 వచ్చింది. భక్తుల కానుకలు ద్వారా బంగారు 18.200 గ్రాములు, వెండి 1073 గ్రాములు వచ్చింది. కువైట్ దీనార్లు 102, అమెరికన్ డాలర్లు 6 వచ్చాయి. ఎన్నడూ లేని విధంగా శ్రావణమాస ఉత్సవాల్లో ఎక్కువ ఆదాయం వచ్చిం దని ఈఓ గురుప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజ నారెడ్డి, పసుపులేటిబాబు, వెంకటస్వామి, సుబ్బరాయుడు, అశోక్, శంకర్‌రెడ్డి, జేఏసీ అధ్యక్షుడు దాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఠం దక్కేదెవరికి?

(మొదటిపేజీ తరువాయి) ప్రతాప్‌రెడ్డి పదోన్నతిపై పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఖాళీ అయిన స్థానాన్ని ఇన్‌ఛార్జి విధు లతో నెట్టుకొస్తున్నారు. రెండు నెలల కిందట సర్వశిక్షా అభి యాన్ జిల్లా పథక అధికారి కార్యాలయంలో రాష్ట్ర పథక అధి కారి స్వయంగా ఆకస్మిక పరిశీలనలు జరిపి వివిధ అంశాలలో కార్యాలయంలోని తప్పిదాలను గుర్తించి క్రమశిక్షణ చర్యలుగా జిల్లా పథక అధికారిని విధుల నుంచి తప్పించారు. అప్పటి నుంచి ఆ పోస్టునూ జిల్లా విద్యాశాఖాధికారి శైలజ ఇన్‌ఛార్జి బాధ్యతతో నెత్తికెత్తుకున్నారు. దీంతో ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖాధికారిగా, జిల్లా విద్యాశాఖాధికారిగా, సర్వశిక్షా అభి యాన్ జిల్లా పథక అధికారిగా ఆమె మూడు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. వేలాది మంది ఉపాధ్యాయులకు నిర్వహించిన బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియలో చురుగ్గా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో విద్యాశాఖలో పదోన్నతులు చేపట్టను న్నారన్న విషయం బయటకు రావడంతో కడప జిల్లాలోనూ కీలకమైన స్థానాలు ఎవరితో భర్తీకానున్నాయన్న అంశం ఆసక్తి రేకెత్తిస్తోంది.

☆ పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో గతంలో పనిచేసిన ఓ అధికారి ప్రస్తుతం ఇతర జిల్లాలో పనిచేస్తున్నారని, ఆయన జిల్లాకు అధికారిగా రానున్నా రన్న ప్రచారం జోరందుకుంది. అదే సమయంలో ఆయనకు ఇక్కడకు రావాలన్న ఆసక్తి లేదని, ఇతర ప్రాంతాలకు వెళ్లాలని నిశ్చయించుకున్నారని మరికొందరు ఆశావహులు పేర్లు వినిపి స్తున్నారు. జిల్లా విద్యాశాఖలోని ఓ అధికారి తానూ పదోన్న తుల జాబితాలో ఉన్నందున అవకాశం మేరకు ప్రయత్నాలు సఫలమయ్యేలా చూసుకుంటున్నారని తెలుస్తోంది.

☆ కడప జిల్లాకు చెందిన అధికారులు శ్రీకాకుళం, విజయ నగరంలో అధికారి హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. వారూ తమ జిల్లాకు రావాలనే ఆకాంక్షతో ఉన్నారని, ఆ మేరకు అవ కాశాలున్నాయని చెబుతున్నారు.

☆ ఈ ఏడాది పదో తరగతి పరీక్షల సమయంలో జిల్లాకు పరిశీలకులుగా వచ్చిన కర్నూలు జిల్లాకు చెందిన ఓ అధికారి జిల్లాకు అధికారిగా వచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మరి కొంతమంది పేర్లు జాబితాలో వినవస్తున్నాయి.

☆ తమకు అనుకూలంగా వ్యవహరించాలని, జిల్లా స్థాయి పోస్టు కావడంతో ఆ సీటులో కుర్చుని 'అర్థవత్'తో విధులు నిర్వర్తించాలని కొందరు పలు విధాలుగా ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారన్న ఆరోపణలు, విమర్శలతో కూడిన ప్రచారం శాఖలో విస్తృతంగా జరుగుతోంది. సొంత జిల్లా, పక్క జిల్లా వంటి కారణాలతోనూ కొంతమంది జాబి తాలో తమ పేరును కడప జిల్లాలో పనిచేయాలనే తలంపుతో ఆలోచన చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

☆ రాష్ట్రవ్యాప్తంగా 28 మంది అధికారులకు పదోన్నతులు కల్పించే దస్త్రం ప్రభుత్వం వద్ద ఉందని తెలుస్తోంది. మొత్తంగా ఆ ప్రక్రియతో జిల్లా విద్యాశాఖాధికారి, సర్వశిక్షా అభియాన్ జిల్లా పథక అధికారి పోస్టులలో ఇన్‌ఛార్జి బాధ్యతలు కాకుండా శాశ్వత ప్రాతిపదికన భర్తీ కావడం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యపై ప్రభావం చూపనుంది.

☆ పర్యవేక్షణ లోపాలతో జిల్లా వ్యాప్తంగా పలు విద్యాల యాలలో సమస్యలు కోకొల్లలుగా దర్శనమిస్తున్నాయి. పాఠశా లల్లో వసతులు, విద్యార్థులకు ఎంత వరకూ సిలబస్ పూర్తి చేశారు, సమ్మేటివ్ పరీక్షల నిర్వహణ, కస్తూర్బా గాంధీ విద్యా లయాలలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం వంటి వాటిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా చర్యలకు ఉపక్రమించాలంటే పోస్టుల భర్తీ అనివార్యమని పలువురు శాఖావర్గాలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆ దిశగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరు కుంటున్నారు.

కుయ్..కుయ్ మెయ్..మెయ్

(మొదటిపేజీ తరువాయి) పట్టించుకోరు. వేరే వాహనాన్ని తీసుకొచ్చినా వారిపై దాడులకు దిగుతున్నారు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొన్ని వివాదాలు పోలీ సుస్టేషన్ల వరకూ వెళ్లాయి. నగరంలోనే మూడు బృందాలు ఇలా వ్యవహరిస్తున్నాయి.

చనిపోతే అంతే : ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చని పోతే మృతదేహాన్ని స్వస్థలానికి చేర్చాలంటే భారీగా బాదేస్తు న్నారు. రిమ్స్ నుంచి కడప, పరిసర ప్రాంతాలకైతే రూ.వెయ్యి వరకు గిట్టుబాటవుతుంది. ఇక్కడ ఏకంగా రూ.2500 నుంచి రూ.3 వేల మధ్యన వసూలు చేస్తున్నారు. రాత్రిపూట తరలిం చాలంటే మరిన్ని ఇబ్బందులు, రెట్టింపు చెల్లింపులు తప్పడం లేదు. రాత్రివేళ తిరుపతి, కర్నూలు, వేలూరు తీసుకెళ్లాలంటే రూ.10 వేలు దాటి వసూలు చేస్తున్నారు. ఓ వైపు రోగి పరి స్థితి చూస్తూ ఆవేదన అనుభవించే బంధువులకు అంబులెన్స్ నిర్వాహకులు పెడుతున్న ఇబ్బందులు మరింత కష్టాన్ని మిగుల్చుతున్నాయి. మరికొందరు వాహనదారులు ప్రైవేటు ఆసుపత్రుల యజమానులతోనూ కుమ్మక్కయ్యారు. అందుకు భారీ మొత్తంలోనే తాయిలాలు ఉంటు న్నాయి. నెలవారీగా కొందరు.. కేసు బట్టి మరికొందరు చెల్లిస్తున్నారు. రిమ్స్‌లోని కొందరు ఎంఎన్ఓలు కూడా మధ్యవర్తులుగా మారారు. వాహనాన్ని సమకూర్చుతామని నమ్మిస్తూ.. తమవాళ్లకు కేసులు అప్పగి స్తున్నారు. ఈ దోపిడీ వ్యవహారంలో కొందరు పోలీసులు కూడా బాధితులుగా మారడం.. తమ వారికే వాహన సౌకర్యం కల్పించేందుకు అష్టకష్టాలు పడి చివరకు అడిగినంత చెల్లించుకోవడం ఇక్కడి కొసమెరుపు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి ఉంది.

చర్యలు తీసుకుంటాం

అంబులెన్స్‌ల నిర్వహణకు సంబంధించి వాస్తవ పరిస్థితిని విచారిస్తాం. నిబంధనలకు లోబడి వాహనం ఉందా? లేదా? అన్న దానిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం. ఫిట్‌నెస్ నుంచి అందులో వసతుల వరకు అన్ని కోణాల్లోనూ పరిశీలిస్తాం. అతిక్రమణ జరిగినట్టు తేలితే తప్పక చర్యలు తీసుకుంటాం. ఇష్టారాజ్యంగా వసూళ్లకు సంబంధించి సంబంధిత శాఖల సమన్వయంతో నిర్ణయం తీసుకుంటాం.

-బసిరెడ్డి, రవాణాశాఖ ఉప కమిషనర్, కడప

నంద్యాలపై పందేల జోరు

(మొదటిపేజీ తరువాయి) రంగంలోకి దిగారు. 20 రోజుల కిందట ఒకటికి ఒకటి అన్న రీతిలో పందేలు సాగాయి. వారం రోజుల నుంచి ట్రెండు మారింది. ఓ పార్టీకి చెందిన నాయకులు ఒకటికి ఒకటిన్నర ఇస్తామని బంపర్ ఆఫర్ ఇవ్వటంతో పందెంరాయుళ్లు భారీ స్థాయిలో పందేలు కట్టినట్లు తెలిసింది. పోలింగ్ సరళిని చూసిన తర్వాత మళ్లీ ఒకటికి ఒకటి పద్ధతిలో పందేలు జరుగుతున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతు న్నాయి. నంద్యాల ఉప ఎన్నికలపై జిల్లా వ్యాప్తంగా దాదాపుగా రూ.150 కోట్ల పందేలు జరిగి ఉంటాయని అంచనా. క్రికెట్ బెట్టింగ్ తరహాలో నంద్యాల ఎన్ని కల బెట్టింగ్‌కు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి పందేలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిసింది. జిల్లాకు చెందిన వ్యక్తులను మధ్యవర్తులుగా నియమించుకుని వారికి పర్సంటేజీలు ముట్టజెబుతున్నారు. కొందరు పందెం రాయుళ్లు నంద్యాలలోనే మకాంపెట్టి పోలింగ్ అనంతర సరళిని తెలుసుకుని తదనుగుణంగా పందేలు కాశారని సమాచారం. నంద్యాల నియోజకవ ర్గంలోని పోలింగ్ కేంద్రాల వారీగా పోలైన ఓట్ల వివరాలు తెలుసుకోవటంలో వారు తలమునకలయ్యారు. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఏ సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువ ఉన్నారు. ప్రధాన పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు ఓటర్లకు డబ్బులను పూర్తి స్థాయిలో పంచారా లేదా అన్న అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. 28న ఫలితాలు వెల్లడవనుండగా అప్పటి వరకూ తగిన సమయం ఉండటంతో పలి తంపై మరింత ఆసక్తి ఏర్పడి పందేలు జోరుగా సాగే అవకాశాలున్నాయని భావిస్తున్నారు.



వారికి ఆటలే లోకం..

రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణింపు



'క్రీడా'ధీరులు..

ట్రిపుల్ ఐటీ సీట్ల సాధకులు

వేంపల్లె, న్యూస్‌టుడే: క్రీడలు దేహదారుఢ్యానికి ప్రతీకలు.. క్రీడల్లో రాణిస్తే వివిధ విద్యాలయాల్లో సీట్లు, ఉద్యోగాల సాధనలో రిజర్వేషన్ కోటా ఉంటుందని సర్కారు చెప్తున్న మాటలను గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన కవల పిల్లలు సాయినిఖిత, లక్ష్మీనిహారికలు నిజంచేశారు. అలాగే కడప జిల్లా మైలవరం మండలం, రామచంద్రాయపల్లెకు చెందిన అనిల్‌కుమార్, అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన శ్రావణి కూడా ఇదే ప్రాతిపదికన క్రీడా కోటాలో ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించారు. వీరు బుధవారం ఒంగోలు, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలు పొందారు. వారికి ఇష్టమైన ఆటలే నేడు ట్రిపుల్ ఐటీల్లో సీట్లు వచ్చేలా చేశాయి. ప్రభుత్వం ట్రిపుల్ ఐటీల్లో క్రీడా కోటా కింద 19 సీట్లు కేటాయించింది. క్రీడల్లో సత్తాచాటిన వీరు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సీట్లు సాధించారు.

నాన్నకు ప్రేమతో..

ట్రిపుల్ ఐటీ మెట్లెక్కిన కవలలు

క్రీడల్లో రాణించి, ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆ తండ్రి.. తన కుమార్తెలను కూడా క్రీడల వైపు మళ్లించారు. దీంతో ఆ ఇద్దరు కవల పిల్లలు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాపోటీల్లో రాణించారు. ఆనక క్రీడా కోటా కింద ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు సాయినిఖిత, లక్ష్మీనిహారికలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన శేషకుమారి, సీహెచ్.నాగరాజులకు సాయినిఖిత, లక్ష్మీనిహారిక అనే ఇరువురు పిల్లలున్నారు. నాగరాజు పిడుగురాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. వీరిరువురి పిల్లలు అక్కడి ఓ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివారు. సాయినిఖిత పదో తరగతిలో 8.5, లక్ష్మీనిహారిక 9.2 జీపీఏ సాధించారు. వీరు నాన్నఆడే ఆటలను చూసి క్రీడలపై మక్కువ పెంచుకున్నారు. ఆమేరకు ఈ ఇరువురు విద్యార్థినులు కత్తిసాము (ఉషూ) నేర్చుకునేందుకు నడుం బిగించారు. వారి ఇష్టాన్ని గుర్తించిన తండ్రి ప్రత్యేకంగా శిక్షకుడిని ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించారు. దీంతో ఈ ఇరువురు విద్యార్థినులు అటు చదువుతూనే ఇటు కత్తిసాములోనూ రాణించారు. 2016 నవంబరులో ప్రొద్దుటూరులో జరిగిన రాష్ట్రస్థాయి కత్తిసాము పోటీల్లో ఈ ఇరువురు పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. అలాగే అదే ఏడాది ఆగస్టుమాసంలో అనంతపురం ఆర్డీటీ క్రీడాప్రాంగణంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. 2017 ఫిబ్రవరిలో ప్రకాశం జిల్లా మార్టూరులో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్స్ కత్తిసాము పోటీల్లోనూ వీరు పాల్గొని సత్తా చాటారు. ఈ ఏడాది జనవరి 17న మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరిగిన జాతీయస్థాయి కత్తిసాము పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఊహించనివిధంగా ఒంగోలు ట్రిపుల్ ఐటీలో క్రీడా కోటా కింద వీరికి సీట్లు వచ్చినట్టు వర్సిటీ అధికారుల నుంచి వర్తమానం అందింది. ఆటే ట్రిపుల్ ఐటీ సీట్లు వచ్చేలా చేసిందని ఆ విద్యార్థినులు చెప్తున్నారు. 'కలసిపుట్టాం.. చదివాం.. ఇప్పుడు కలిసే ట్రిపుల్ ఐటీలో చేరుతున్నామ'న్నారు.

కూలీ ఇంట క్రీడా రత్నం



తల్లి మేరీతో అనిల్‌కుమార్

కూలీ ఇంట క్రీడారత్నం మెరిసింది. మైలవరం మండలం, రామచంద్రాయపల్లెకు చెందిన మేరీ, ప్రభుదాస్ దంపతులు పేదకుటుంబానికి చెందినవారు. వీరు నిత్యం కూలిపనికి వెళ్లి తమ కుమారుడు అనిల్‌కుమార్‌ను చదివించారు. అనిల్‌కు సాఫ్ట్‌బాల్ క్రీడ అంటే ఎంతో ఇష్టం. ఇతను జమ్మలమడుగు పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటూ తనకు ఇష్టమైన సాఫ్ట్‌బాల్ ఆటలో సత్తా చాటాడు. వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్ నుంచి మెలకువలు నేర్చుకొని సాధన చేసేవాడు. ఇతను పదో తరగతిలో 10కి 9 జీపీఏ సాధించాడు. ఈయన 2014 నుంచి ఇప్పటివరకు మహబూబ్‌నగర్, అనంతపురం, గుంటూరు, శ్రీకాకుళం, కర్నూలు తదితర ప్రాంతాల్లో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో 15 పర్యాయాలు పాల్గొని ప్రశంసాపత్రాలు పొందాడు. అలాగే 2014లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో, 2015లో నిజామాబాద్‌జిల్లా ఆర్మూరు, 2016లో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దుర్గ్‌లోను, 2017 హర్యాణాలో జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచాడు. ఇంజినీరింగ్ పూర్తిచేసి మంచి ఉద్యోగం సాధించి, తల్లిదండ్రులకు అండగా నిలుస్తానని ఆ విద్యార్థి చెబుతున్నాడు.

'హాకీ'రాణి.. శ్రావణి




తల్లి ధరణితో శ్రావణి

మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఈ 'హాకీ'రాణి తన సత్తా చాటుతూ ముందుకుసాగుతోంది. అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన ధరణి, చంద్రశేఖర్ దంపతులు మధ్యతరగతి కుటుంబానికి చెందినవారు. వీరికి శ్రావణి, ప్రణయ్ అనే ఇద్దరు పిల్లలున్నారు. శ్రావణికి చిన్ననాటి నుంచి హాకీ ఆట అంటే ప్రాణం. ఈమె అక్కడున్న ఓ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 9.5 జీపీఏ సాధించింది. ఈమె అటు చదువులోనూ, ఇటు హాకీలోనూ రాణించింది. 2015, 2016లో అనంతపురంలో రెండు పర్యాయాలు జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ఈమె సత్తాచాటింది. అలాగే 2017లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన జాతీయస్థాయి హాకీ పోటీల్లోనూ రాణించింది. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో సీటు దక్కించుకుంది. భవిష్యత్తులో తాను ఐఏఎస్‌నై పేదలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని ఈ విద్యార్థిని చెబుతోంది.

చాపాడుకు చెందిన రాజేష్ (పేరు మార్చాం) ప్రొద్దుటూరులోని ఓ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో రెండో సంవత్సరం బి.కాం చదువుతున్నాడు. ప్రతిరోజు ఇంటి నుంచే కళాశాలకు వెళతాడు. ఉదయం ఇంటి వద్ద అల్పాహారం తినివెళ్లి, సాయంత్రం 5 గంటలకు మళ్లీ ఇంటికి చేరుతాడు. మధ్యాహ్న సమయంలో రోడ్లపక్కన బండ్లపై అమ్మే ఆహారాన్ని తింటాడు. ప్రతిరోజు ఇలా నాసిరకమైన, కల్తీ పదార్థాలతో తయారుచేసే ఆహారాన్ని తినడం వల్ల తరచూ అనారోగ్యం బారినపడి ఆసుపత్రులకు వెళ్తున్నాడు. కల్తీ పదార్థాలు, అపరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని వైద్యులు చెప్పారు.

ముద్దనూరుకు చెందిన లావణ్య (పేరు మార్చాం) పులివెందులలోని ఓ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం బి.ఎస్‌సి చదువుతోంది. ప్రతి రోజు ఉదయం కళాశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వస్తోంది. తోటి అమ్మాయిలతో కలిసి మధ్యాహ్న సమయంలో సమీపంలోని క్యాంటీన్‌తో పాటు కళాశాల బయట దొరికే తినుబండాలను కూడా ఈమె తింటోంది. ఉదయం ఇంటి నుంచి భోజనం తీసుకెళ్లకపోవడం, బయటి తిండిపై ఆధారపడడంతో ఈమె ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరింది. వైద్యపరీక్షలు చేసిన అనంతరం వైద్యులు ఆమెకు టైఫాయిడ్ సోకినట్టు, కలుషిత ఆహారం తీసుకోవడమే ఇందుకు కారణమని చెప్పారు.



అమ్మ వంటకు దూరమై.. అనారోగ్యానికి చేరువై..



మేలు : ఇంటి ఆహారం తింటున్న విద్యార్థులు



కీడు : రోడ్డు పక్కన కలుషిత వాతావరణంలో తిండి

ముద్దనూరు (ఎర్రగుంట్ల), న్యూస్‌టుడే : జిల్లాలో జూనియర్ కళాశాలలు 187, డిగ్రీ కళాశాలలు 81, పాలిటెక్నిక్ కళాశాలలు 20, ఇంజినీరింగ్ కళాశాలలు 23 ఉన్నాయి. వీటిలో సుమారు 80 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో సుమారు 20 వేల మంది గ్రామీణ విద్యార్థులున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన యువత ఆహార నియమావళి పట్ల శ్రద్ధ తీసుకోవడం లేదు. పౌష్టికాహార లోపంతో సతమతమవుతున్నారు. కౌమార, యవ్వన వయసులో సరైన ఆహారం తీసుకోకపోవడంతో యువత బలహీనమవుతున్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు మెరుగైన పౌష్టికాహారం తీసుకునేందుకు ఆసక్తి చూపడంలేదు. పట్టణాలకు చదువుకోడానికి వెళ్లే విద్యార్థుల్లో ఇళ్ల నుంచి భోజనం తీసుకెళ్లేవారు చాలా తక్కువ మంది ఉంటున్నారు. విద్యార్థినుల్లో చాలామంది అల్పాహారంతోనే సరిపెట్టుకుంటుంటే.. ఇంకొందరు పచ్చడి మెతుకులతో ఆకలి తీర్చుకుంటున్నారు. మరికొందరు దగ్గర్లో బండ్లపై దొరికే ఆహారాన్ని తింటున్నారు. ఇక అబ్బాయిల్లో ఎక్కువమంది ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటుపడి అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. కళాశాలకు పాత్రలో భోజనం తీసుకెళ్లడాన్ని నామోషీగా భావిస్తున్నారు. లావెక్కిపోతామని భావిస్తూ కొందరు అమ్మాయిలు అసలు మధ్యాహ్న భోజనాన్నే మానేస్తున్నారు. కళాశాలకు క్యారేజీ తీసుకెళ్లడమే మానేసిన అబ్బాయిలు అనేకమంది ఫాస్ట్‌ఫుడ్స్ స్వీకరిస్తూ అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారు. కౌమార, యవ్వన దశల్లో మంచి పౌష్టికాహారం తీసుకోవాలని జాతీయ పౌష్టికాహార సంస్థ సూచిస్తోంది. అయితే దాదాపు యువత అంతా దీన్ని పాటించడం లేదనే చెప్పాలి.

ఉదయాన్నే హడావుడి.. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద యువత సరైన ఆహారం తీసుకోవడంలేదు. ఉదయం హడావుడిగా ఇంట్లో అందుబాటులో ఉన్నదేదో వీరు తినేస్తున్నారు. కొందరు చపాతీనో, ఉప్మానో బాక్సుల్లో పెట్టుకొని కళాశాలలకు పరుగులు తీస్తున్నారు. ఇక పట్టణ ప్రాంత విద్యార్థులు ఇంట్లో అల్పాహారం తిని, మధ్యాహ్న సమయంలో బయటి తిండిపై ఆధారపడుతున్నారు. సకాలంలో ఆహారం తినకుంటే జీర్ణాశయంలో ఆమ్లాలు విడుదలై జీర్ణకోశ వ్యవస్థ దెబ్బతిని అనారోగ్యానికి గురవుతారని వైద్యులు చెబుతున్నారు. సాయంత్రం ఇంటి కెళ్లి భోజనం చేసేవరకు వీరు సరైన ఆహారమే తీసుకోని పరిస్థితి ఏర్పడుతోంది.

రోడ్ల పక్కన బండ్లు.. కలుషిత ఆహార కేంద్రాలు.. కళాశాలలకు వచ్చే విద్యార్థుల్లో మధ్యాహ్న భోజనం తెచ్చుకోని అనేకమంది దగ్గరలోని క్యాంటీన్లనో, రోడ్లపక్కన ఉండే తోపుడుబండ్లనో ఆశ్రయిస్తున్నారు. బయట తినుబండారాలు అమ్మేవారు ఒకసారి వాడిన నూనెను పదేపదే వినియోగిస్తుండడంతో దాని నాణ్యత తగ్గడంతో పాటు అది విషతుల్యమవుతోంది. వండిన పదార్థాలపై సరిగా మూతలు పెట్టకపోవడంతో దుమ్ము, ధూళి వాటిపై పడడంతో తిన్నవారు అనారోగ్యానికి గురవుతారు. క్రమం తప్పకుండా అపరిశుభ్రమైన తినుబండారాలు తింటే జీర్ణకోశవ్యాధుల బారిన పడక తప్పదు. అందుకే విద్యార్థుల్లో కనీసం సగం మంది జీర్ణకోశవ్యాధులకు గురవుతున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. అలాగే మరి కొందరు అలర్జీ, రక్తహీనత బారిన పడుతున్నారు. ఇంకా టైఫాయిడ్, అమీబియాసిస్ వంటి జబ్బులకూ గురవుతున్నారు.

బాధ్యత తల్లిదండ్రులదే..

- యవ్వన దశలో ఉన్న విద్యార్థినీవిద్యార్థులు మెరుగైన పౌష్టికాహారం తీసుకునేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి.
- ప్రతి రోజూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వారు భోజనం చేసేలా దృష్టి సారించాలి.
- సాధ్యమైనంతవరకు పప్పుతో పాటు, ఆకుకూరలు, తాజా కూరగాయలతో ఆహారం, పాలు, గుడ్డు అందివ్వాలి.
- ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటు పడవద్దని పిల్లలను హెచ్చరించాలి.
- కళాశాలకు ప్రతిరోజూ ఇంటినుంచి క్యారేజీ తీసుకెళ్లేలా అలవాటు చేయాలి.

ఏయే పదార్థాల్లో ఎంత మేర శక్తి అంటే..

ఆహారపదార్థం	గ్రాములు	శక్తి (కిలో క్యాలరీల్లో)
అన్నం	100	130
గుడ్డు	ఒకటి	65
ఇడ్లీ	రెండు	80
చపాతి	ఒకటి	60
పప్పు	100	62
పాలు	100 మి.లీ.	62
పెరుగు	100	100
క్యారెట్	100	41

భవిష్యత్తులో ఇబ్బందులే..



యవ్వన దశలోని విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయి. ఎనీమియా, కాళ్లు, చేతులు నొప్పి పెట్టడం, తలనొప్పి వంటి లక్షణాలు కన్పిస్తాయి. దీర్ఘకాలం బయటి ఆహారం తీసుకుంటే జీర్ణాశయంలో అల్సర్లు, స్థూలకాయం, డయాబెటిస్ వస్తాయి. ఈ దశలో ఆహారంపై దృష్టి పెట్టకుంటే ఆరోగ్యసమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

-ఎం.శిల్ప, వైద్యురాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఎర్రగుంట్ల.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



విద్యార్థులు విద్యతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కళాశాలలకు వచ్చే విద్యార్థులు ఫ్యాషన్ అంటూ సరైన ఆహారం తీసుకోకపోతే ఎలా? ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటేనే చక్కగా విద్య ఒంటపడుతుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు క్యారేజీ తెచ్చుకోవడానికి సిగ్గుపడకూడదు. తరగతిగదుల్లో పాఠాలు సక్రమంగా వినాలంటే శక్తి అవసరం. ఇంట్లో తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకొని, వారు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై అవగాహన కల్పించాలి. విద్యార్థులు మంచి ఆహారం తీసుకోవడం వల్ల పాఠ్యాంశాలు వినే సమయంలో నీరసం రాకుండా ఉంటుంది.

-ఎస్.రవి, ఆర్ఐవో.

సంపూర్ణ ఆహారం చాలా అవసరం



కౌమార, యవ్వన దశలోని విద్యార్థులకు సంపూర్ణ ఆహారం చాలా అవసరం. ప్రతి రోజు తీసుకునే ఆహారంలో శరీరానికి శక్తిని ఇచ్చే కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. ప్రొటీన్లు ఎక్కువగా ఉన్న గుడ్లు, పాలు, చేపలు తీసుకోవాలి. చిరుధాన్యాలతో చేసిన ఆహారపదార్థాలు, పీచు, ఖనిజలవణాలు, విటమిన్లు కలిసిన పదార్థాలు తీసుకోవాలి. మంచి కంటిచూపు కోసం ఆకుకూరలను అధికంగా వినియోగించాలి. ఫోలిక్‌యాసిడ్ కోసం పండ్లు, రక్తహీనత నుంచి బయటపడడానికి ఖర్జూరాలు బాగా తినాలి.

- బాలకృష్ణ, సైన్సు ఉపాధ్యాయుడు, జడ్పీ బాలుర ఉన్నతపాఠశాల, ఎర్రగుంట్ల.

నమో రాతి వినాయకా.. నమో!



వినాయకుడిని తలపిస్తున్న బండరాయి

గరిక మాటున ఉన్న ఆ రాతి వినాయక రూపాన్ని చూసినవారు చకితులవుతున్నారు. భక్తితో నమస్కరిస్తున్నారు. పులివెందుల శిల్పారామం పైభాగంలో ఉన్న జలపాతం వద్దకు వెళ్లి తిరిగివచ్చే మార్గంలో పెద్ద పెద్ద బండరాళ్లు కన్పిస్తాయి. వాటిలో చుట్టూ గరికతో నిండిన ఒక నల్లని రాయి వినాయకుడి రూపంలో ఉండి ఆకట్టుకుంటోంది. వినాయక చవితి పండుగ సమీపిస్తున్న తరుణంలో ఈ దృశ్యం 'న్యూస్‌టుడే' కెమెరా కంటికి చిక్కింది.

- పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే

అక్కాచెల్లెళ్ల ప్రాణత్యాగానికి గుర్తులే..

నేటి పెద్దకొమ్మెర్ల, చిన్నకొమ్మెర్ల!

పేరులో'నేముంది'



పెద్ద అక్కమ్మ ప్రాణత్యాగం చేసిన చోట ఏర్పాటుచేసిన రాతి స్థూపం..



చిన్న అక్కమ్మ ప్రాణార్పణం చేసిన ప్రాంతంలో ఏర్పాటైన మరో స్థూపం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జమ్మలమడుగు నియోజకవర్గంలోని మైలవరం మండలం పెద్దకొమ్మెర్ల, చిన్నకొమ్మెర్ల గ్రామాలకు ఆ పేర్లు ఎలా వచ్చాయో వివరించే ఆసక్తికరమైన కథ నేటికీ ప్రచారంలో ఉంది. ప్రస్తుతమున్న పెద్దకొమ్మెర్ల, చిన్న కొమ్మెర్ల గ్రామాల మధ్య ఒక పెద్ద చెరువు ఉండేది. దీనికి ఏటా వరదలు వచ్చి రెండు చోట్ల గండ్లు పడుతుండేవి. వాటి ద్వారా సమీప ప్రాంతాల్లోని పంటపొలాలను వరదనీరు ముంచెత్తేది. వరదల కారణంగా పంటలు కూడా సక్రమంగా పండేవి కావు. స్థానిక ప్రజలు గండ్లు పడిన ప్రాంతాల్లో బాగు చేసేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయేది. చెరువుకు సమీపంలో నివాసముంటున్న కోమిరెడ్డి అనే వ్యక్తికి పెద్ద అక్కమ్మ, చిన్న అక్కమ్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉండేవారు. ఒక రోజు కోమిరెడ్డి కలలోకి చెరువుగట్టు దేవత కనిపించి.. నీ ఇద్దరు కుమార్తెల ప్రాణత్యాగంతోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పడంతో ఆయన భయాందోళనలకు గురయ్యారు. తండ్రి దిగాలుగా ఉండడాన్ని గమనించిన ఆ ఇద్దరు కుమార్తెలు ఆయన్ను కారణమడగ్గా తనకు వచ్చిన కలను ఆయన వారికి వివరించారు. తమ వల్ల ఇక్కడి ప్రాంతం బాగుపడుతుందంటే అంతకంటే ఇంకేమి కావాలని పేర్కొన్నవారు.. ఒక్కో గండి వద్దకు ఒక్కొక్కరు వెళ్లి ప్రాణత్యాగం చేసుకుంటారు. పెద్ద అక్కమ్మ ఆహుతైన గ్రామాన్ని పెద్దకొమ్మెర్ల అనీ, చిన్నఅక్కమ్మ ప్రాణత్యాగం చేసుకున్న ప్రాంతాన్ని చిన్నకొమ్మెర్ల అని పిలుస్తున్నారు. పెద్ద అక్కమ్మ, చిన్న అక్కమ్మ త్యాగాలను స్మరించుకుంటూ ఏటా ఉగాది రోజున ఆ గ్రామాల ప్రజలు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.




బాతుతో ఆడుకుంటున్న చిన్నారి బొమ్మ



సింహం, జిరాఫీల బొమ్మలు..

బడి కాదు.. బాలల నేస్తం!

- బుజ్జాయిలను ఆకట్టుకొంటున్న చిత్రాలు
- ప్రతి గోడ చూపు తిప్పనివ్వదు..
- ఎర్రగుంట్ల అంగన్వాడీకేంద్రం ప్రత్యేకత
- కొద్దికాలంలో మిగిలిన ఆదర్శ కేంద్రాలూ ఇలాగే మారనున్నాయి..





పాఠశాలకు వెళుతున్న చిన్నారి బొమ్మ.. పాఠశాల గోడలపై పండ్ల చిత్రాలు

ఎర్రగుంట్ల పురపాలికలోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రం అక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరినీ కట్టిపడేస్తుంది. అక్కడ ప్రతి గోడ బోధిస్తుంది. గోడలపైఉన్న బొమ్మలను పిల్లలను చూపు తిప్పనివ్వవు. ఆంగ్లవిద్యను ప్రవేశపెట్టడంలో భాగంగా కొన్ని కేంద్రాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. చిన్నారులకు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆదర్శ అంగన్వాడీ కేంద్రాలకు రూపకల్పన చేసింది. ఎర్రగుంట్లలోని ఆదర్శ అంగన్వాడీకేంద్రం గదుల్లోని గోడలపై జంతువులు, పక్షులు, ఆంగ్ల అక్షరాలు, చిన్నారుల బొమ్మలు అందంగా అమరాయి. కొన్ని సజీవంగా ఉన్నాయా అనే భ్రమ కల్గిస్తున్నాయి. అలాగే ఇక్కడ చిన్నారులకు టెలివిజన్ ద్వారా అక్షరాలను నేర్పించడంలో భాగంగా ప్రతి గదిలో ఎల్ఈడీ టీవీ సెట్లను ఏర్పాటుచేస్తున్నారు. అలాగే ఈ కేంద్రాన్ని, ఇక్కడి బోధనగదులను ప్రత్యేకంగా అలంకరించారు. పురపాలిక అధికారులు రూ.లక్షలు వెచ్చించి ఈ అంగన్వాడీ కేంద్రాన్ని రూపొందించారు. ఈ కేంద్రాన్ని చూసిన తల్లిదండ్రులు తమ చిన్నారులను ఇక్కడికే పంపించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఆదర్శ అంగన్వాడీకేంద్రాన్ని ఇలా రూపొందించాలని, కార్పొరేట్ స్థాయి విద్యను పేద చిన్నారులకు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. జిల్లాలో ఎంపికచేసిన ఆదర్శ అంగన్వాడీ కేంద్రాలన్నీ కొద్దికాలంలో ఇలా మారే అవకాశం ఉందని, మన బుజ్జాయిలందరికీ మంచి విద్య అందనుందని పరిశీలకులు భావిస్తున్నారు. - ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే.





అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చైతన్యమురళి

నైతిక విలువలతో కూడిన విద్య అవసరం

కడప విద్య, న్యూస్‌టుడే : విద్యార్థికి నైతిక విలువలతో కూడిన విద్య అవసరమని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చైతన్యమురళి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవం నిర్వహించారు. చైతన్యమురళి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యావిధానం సక్రమంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించినప్పుడే విద్యకు సార్థకత ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ ఆర్జేడీ సుగుణ మాట్లాడుతూ విద్యార్థి దశలో కష్టపడితే తరువాత ఉజ్వల భవిష్యత్తు ఉంటుందనీ నేటి యువత పెడదోవ పట్టకుండా క్రమశిక్షణ అలవరచుకుంటే జీవితం ఆనందంగా ఉంటుందని తెలిపారు. డీవీఈవో చంద్రమౌళి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో సానుకూల దృక్పథాన్ని అలవరచుకోవాలనీ రాబోవు కాలంలో ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా నడుచుకోవాలని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవి మాట్లాడుతూ.. చదువుతోపాటూ సంస్కారం కలిగి ఉన్నపుడు వ్యక్తికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్‌సాహెబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, అడిషనల్ ప్రిన్సిపల్ గుప్తా, ఎక్సైజ్ సీఐ వెంకటరమణ, అధ్యాపకులు డాక్టర్ రామాంజులరెడ్డి, వెంకటసుబ్బయ్య, మూర్తి, నారాయణస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, నీలవేణి, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీర్లై సమాజానికి ఉపకరించాలి

★ ట్రిపుల్ ఐటీల్లో 266 మందికి ప్రవేశాలు

★ 72 మంది విద్యార్థుల గైర్హాజరు

వేంపల్లె, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలు పొందిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ఇంజినీర్లుగా తయారుకావాలని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య భగవన్నారాయణ అన్నారు. సూపర్‌న్యూమరరీ, క్రీడా కోటా కింద ఎంపికైన విద్యార్థులకు బుధవారం ఇక్కడి కేంద్ర గ్రంథాలయంలో ప్రవేశాలు కల్పించారు. సూపర్ న్యూమరరీ, క్రీడాకోటా కింద 338 మందికిగాను 266 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. 72 మంది గైర్హాజరయ్యారు. డైరెక్టర్ మాట్లాడుతూ అన్ని సామాజికవర్గాల వారికి మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో సూపర్‌న్యూమరరీ కింద 328 మందికి ప్రభుత్వం ఈ రెండు ట్రిపుల్ ఐటీల్లో అవకాశం కల్పించిందన్నారు. ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య వెంకటబసవరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ట్రిపుల్‌ఐటీలు వరం వంటివన్నారు. అనంతపురం జిల్లా ఖాదరపేటకు చెందిన లక్ష్మీప్రియకు ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్, కర్నూలు జిల్లా కరిమెద్దులకు చెందిన హుస్సేన్‌కు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రవేశపత్రాలను అందించారు. పరిపాలనాధికారులు డాక్టర్ అమరేంద్రకుమార్, డాక్టర్ మహబూబ్ జిలానీ, అకడమిక్ డీన్లు కొండారెడ్డి, హనుమంతరావు, అసోసియేట్ డీన్ రోజర్‌బిన్నీ, సలహాదారులు కేఎల్‌ఎన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో బుధవారం 266 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. ప్రవేశాల విభాగం కన్వీనర్ కొండారెడ్డి నేతృత్వంలో ప్రవేశాలు కల్పించారు. సూపర్‌న్యూమరరీ, క్రీడల కోటా కింద 338 మందికి ప్రవేశాలు కల్పించాల్సి ఉండగా 266 మంది విద్యార్థులు మాత్రమే ప్రవేశాలు పొందారు. ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు కులధ్రువీకరణపత్రం లేకపోవడంతో కర్నూలు జిల్లా నందికొట్కూరుకు చెందిన లక్ష్మీదేవి, మురళీ దంపతుల కుమార్తె అయిన శ్రావణి సీటు కోల్పోయారు.





ప్రవేశపత్రాన్ని అందిస్తున్న డైరెక్టర్ భగవన్నారాయణ.. మాట్లాడుతున్న ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ వెంకటబసవరావు

24 వరకూ ప్రవేశాలు

కడప విద్య, న్యూస్‌టుడే : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అన్ని డిగ్రీ, పీజీ కోర్సులలో అడ్మిషన్ల గడువు ఆగస్టు 24వ తేదీ వరకూ ఉందని రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్బనరసయ్య ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ (బీఏ, బీకాం, బీఎస్సీ), ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏ, పలు డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. యూనివర్శిటీలో ఉన్న కోర్సుల గురించి అన్ని వర్గాల్లో అవగాహన కల్పించడంతోపాటూ ఎక్కువ మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకునేలా చూడాల్సిన నైతిక బాధ్యత కౌన్సెలర్లపై ఉందని పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో ఈ నెల 24వ తేదీలోగా ఎలాంటి అపరాధరుసుం లేకుండా ఫీజు చెల్లించి అడ్మిషన్ తీసుకోవచ్చని తెలిపారు.



దీక్షా శిబిరాన్ని ప్రారంభిస్తున్న లేవాకు నితీష్‌రెడ్డి

48వ రోజుకు ఉక్కు దీక్షలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోటిరెడ్డి కూడలిలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు బుధవారంతో 48వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను బాలాజీ ఐటీ మేనేజ్‌మెంట్ కళాశాల అధినేత నితీష్‌రెడ్డి ప్రారంభించారు. కళాశాల విద్యార్థులు దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడప ఉక్కు జిల్లా వాసుల హక్కు అని అన్నారు. తెలంగాణా రాష్ట్రాన్ని 50 ఏళ్లు ఉద్యమం చేసి అక్కడి వారు సాధించుకున్నారని, కడప ఉక్కుపై కూడా ఎన్ని ఏళ్లు అయినా పోరాడాలని పిలుపునిచ్చారు. భావిభారత పౌరులైన విద్యార్థులు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని అన్నారు. విభజన చట్టంలోని హామీని అమలు చేయకుండా ఈ ప్రాంత యువత, నిరుద్యోగులు, విద్యార్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఉద్యమానిన సామాజిక మాధ్యమాల ద్వారా ప్రధానమంత్రికి తెలిసేలా యువత నడుంబిగించాలని కోరారు. రావియుస రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో 40 మంది దీక్షలలో కూర్చున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'దొండకాయ పల్లీ ఇగురు'** మీచేతి వంట **'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాప్సికం ఫ్రిట్టర్స్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెంలో పరవళ్ళు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 ఆనందోబ్రహ్మ రిపీట్

01:15 డిజె రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 మైకేల్ మదన్ కామరాజు

09:45 ది బ్రేకప్ కన్సల్టంట్

10:00 ఆనందోబ్రహ్మ

10:15 డిజె

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: మార్నింగ్ షో: **హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: **ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: ఫస్ట్ షో: **రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను **రాఘవపూడితో** గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – పన్నీర్ మఖనీ రైస్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం)** – ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – బెల్లం రవ్వ హల్వా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్రీ, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)** – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – పన్నీర్ టమాటో మసాలా, **మ.2.30: చోటా షెఫ్** – పొటాటో క్యాబేజి బాల్స్, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి** – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **మధుమేహం... ఆధునిక చికిత్సలు**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **మధుమేహం... ఆధునిక చికిత్సలు**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం , **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండెఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: గోలీమార్.





బిందు, తుంపర్ల సేద్యాన్ని తిలకిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



వర్మీకంపోస్టును పరిశీలిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

బట్టీకి నై.. ప్రయోగాలకు సై

క్షేత్ర పర్యటనలతో విద్యాబోధన

విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తి

ప్రత్యక్ష అనుభూతి పొందామంటున్న విద్యార్థులు

రాష్ట్ర ప్రభుత్వం గతేడాది పాఠశాలలో విద్యను అభ్యసించే 6నుంచి 10వతరగతి విద్యార్థులకు నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టింది. ఇందులో పాఠశాలలో నిర్వహించే పరీక్షల సగటు ద్వారా ఉపాధ్యాయుడే 20 మార్కులు విద్యార్థికి కేటాయిస్తోంది. అంతర్గత మార్కులను కేటాయించడంలో భాగంగా ప్రతి విద్యార్థి ప్రాజెక్టు పనిని తప్పనిసరిగా చేయాలి. ఇందుకు పది మార్కులు కేటాయించింది. జిల్లాలోని పలు పాఠశాలల్లో ప్రాజెక్టు పనులను నిర్వహిస్తూ మార్కులు కేటాయిస్తున్నారు. దీంతో విద్యార్థులలో బట్టీ విధానాన్ని రూపుమాపాలని విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించాలని కృషి చేస్తున్నారు. రాయచోటిలోని మాసాపేట సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు ఇటీవల ప్రాజెక్టు పనుల కోసం పొలంబాట పట్టిన విధానంపై ప్రత్యేక కథనం.

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: ఈ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదివే 150 మంది విద్యార్థులు జీవశాస్త్ర పాఠ్యాంశంలో ఉన్న వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్లపై ప్రత్యేకంగా క్షేత్ర పర్యటన చేయడానికి పాఠశాలకు కిలో మీటరు దూరంలో ఉన్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ వ్యవసాయ క్షేత్రంలో ఆదర్శ రైతు సుగవాసి సుధాకర్ అమలు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ విధానాన్ని పరిశీలించారు. రసాయనిక ఎరువులు విరివిగా ఉపయోగిస్తే భూసారం ఏ విధంగా తగ్గిపోయేది ప్రత్యక్షంగా పరిశీలించారు. రసాయన ఎరువులతో ఉత్పత్తి అయిన ఆహార పదార్థాలను తీసుకుంటే మానవులకు ఎన్నో వ్యాధులు సంక్రమిస్తున్నాయని తెలుసుకున్నారు. ఇందుకు భిన్నంగా సేంద్రియ ఎరువులు వాడకం ద్వారా రైతులకు ఎంతో వ్యయం తగ్గుతుందని వీటిని స్థానికంగా లభించే జీవ వ్యర్థాలతో తయారు చేసుకోవచ్చుననే విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్మీకంపోస్టు, పంటల చీడపీడల నివారణకు రసాయనిక మందులు కాకుండా ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన కషాయాలు విపులంగా తెలుసుకున్నారు. ఈ వ్యవసాయ క్షేత్రంలో ఆధునిక పద్ధలతో బిందు, తుంపర సేద్యం వల్ల నీటి శాతం తక్కువతో పంట దిగుబడి పెంచుకోవచ్చని తెలుసుకున్నారు. ఈ పాఠశాలలోని విద్యార్థుల మాదిరిగానే జిల్లాలోని అన్ని పాఠశాలలల్లో ఇలాంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు పాఠ్యాంశాల పట్ల ఆసక్తి పెరుగుతుందని చెప్పక తప్పదు.

ఆసక్తి పెరిగింది



క్షేత్ర పర్యటన ద్వారా పాఠ్యాంశం పట్ల ఆసక్తి పెరిగింది. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశం విషయాలను ప్రత్యక్షంగా చూశా. ఎంతో ఉపయోగకరంగా ఉంది.

-ఎం. పవన్‌కుమార్ నాయక్, 9వతరగతి విద్యార్థి, ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట, రాయచోటి

కొత్త ఆలోచనలు స్ఫురించాయి



తరగతి గదికి దూరంగా వ్యవసాయ క్షేత్రంలో పర్యటించడంతో కొత్త అనుభూతి పొందాం. ఇందులోని అంశాలను పరిశీలించడం వల్ల కొత్త ఆలోచనలు స్ఫురించాయి.

-డి.దినేష్, 9వతరగతి విద్యార్థి, ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట

ప్రత్యక్ష అనుభూతి పెరిగింది



సేంద్రియ ఎరువు తయారు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా చూడటంతో కొత్త అనుభూతి కలిగింది. పర్యావరణ పరిరక్షణకు సేంద్రియ ఎరువులు వాడాలి. మా తల్లిదండ్రులకు కూడా సేంద్రియ ఎరువులను వాడాలని తెలియజేస్తాం.

-ఎస్.నాగమణి, 9వతరగతి విద్యార్థిని, ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట,

వ్యవసాయంలో నూతన పోకడలు తెలిశాయి



వ్యవసాయాన్ని పురాతన పద్ధతులతో కాకుండా ఆధునిక పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు ఏ విధంగా సాధించవచ్చో తెలుసుకున్నాం. బిందు, తుంపర సేద్యంతో నీటిని పొదుపు చేసుకోవచ్చు.

-ఎ.హారతి, 9వతరగతి విద్యార్థిని, ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట

బోధన సులభతరం



విద్యార్థులు క్షేత్ర పర్యటన ద్వారా తరగతి గదిలో పాఠ్యాంశ విషయాలు సులభతరంగా బోధించవచ్చు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలు చిరకాలంగా గుర్తుండి పోతాయి.

-ఎన్.లక్ష్మీనారాయణ, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట, రాయచోటి

కొత్తగా అనిపించింది



నేను ఈ మధ్యనే ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించా. తరగతి గది నుండి బయట వాతావరణంలో విద్యార్థులకు బోధించడం కొత్తగాను, ఆసక్తిగా ఉంది.

ఎస్. జాకోబ్, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట, రాయచోటి

ఎంతో ఉపయోగం



రసాయనిక ఎరువుల కన్నా సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలి. దీనిపై ప్రజలు చైతన్యవంతులు చేయవలసి ఉంది. ప్రభుత్వం కూడా సేంద్రియ ఎరువుల వాడకాన్ని ఎక్కువా ప్రోత్సహించాలి.

-ఎస్.ఫైరోజా, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు, ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట, రాయచోటి

బట్టీ విధానానికి స్వస్తి



విద్యార్థులు క్షేత్ర పర్యటన ద్వారా బట్టీ పట్టి జవాబులు రాసే పద్ధతికి స్వస్తి పలకాలనే ఇలాంటి కార్యక్రమాలు చేపడతున్నాం. విద్యార్థి స్వయంగా ఆలోచించి జవాబులు రాసేందుకు ఈ క్షేత్ర పర్యటనలు దోహదపడుతాయి.

-ఎం.నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట, రాయచోటి

శతకబాదిన నితీష్‌కుమార్

ఆరు వికెట్లు నేలకూల్చిన రామనుజ ◆ అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీ



అచ్యుత్‌వర్మ నాలుగు వికెట్ల ప్రదర్శన

కడప క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో శనివారం నుంచి ప్రారంభమైన మ్యాచ్‌లో కృష్ణ, తూర్పుగోదావరి జట్లు తలపడుతున్నాయి. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణ జట్టు 57.1 ఓవర్లలో 123 పరుగులకే ఆలౌట్ అయింది. కృష్ణ జట్టు బ్యాటింగ్‌లో సుభాష్ 31 పరుగులు (4 ఫోర్లు), సుభాని 32 పరుగులు (3 ఫోర్లు), సుశాంత్ నాయుడు 24 పరుగులతో రాణించారు. తూర్పుగోదావరి జట్టు బౌలింగ్‌లో సూర్య చైతన్య 30 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు, అచ్యుత్‌వర్మ 28 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన తూర్పుగోదావరి జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 33 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది. ఇందులో శ్రీచక్రి ఐదు పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు

చిత్తూరు బౌలర్లపై విరుచుకుపడ్డ నితీష్

కేఎస్ఆర్ఎం మైదానంలో జరుగుతున్న మరో మ్యాచ్‌లో విశాఖపట్నం, చిత్తూరు జట్లు ఢీకొన్నాయి.. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 101 ఓవర్లలో 292 పరుగులకు ఆలౌట్ అయింది. విశాఖపట్నం జట్టులో నితీశ్ కుమార్ ఒక్కడే 124 పరుగులు (158 బంతులు, 25 ఫోర్లు), హేమంత్ 66 పరుగులు (8 ఫోర్లు), రాహుల్ కుమార్ 54 పరుగులు (7 ఫోర్లు, సిక్స్) చేశారు. చిత్తూరు జట్టు బౌలింగ్‌లో దీపక్ రామానుజ 92 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు, లిఖిత్‌కుమార్ 88 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశారు.

■ కేఓఆర్ఎం మైదానంలో పశ్చిమ గోదావరి, నెల్లూరు జట్లు తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన పశ్చిమగోదావరి జట్టు 79.5 ఓవర్లలో 181 పరుగకు ఆలౌట్ అయింది. నెల్లూరు జట్టు బ్యాటింగ్‌లో కెఎస్ఎన్ రాజు 42 పరుగుల (6 ఫోర్లు), సత్యదేవ్ 23 (5 ఫోర్లు) పరుగులు చేశారు. నెల్లూరు జట్టులో ఫర్హాత్ ఖాదరి 45 పరుగులు ఇచ్చి 3 వికెట్లు, ప్రసాద్, అజిత్ బాబు, తౌసిఫ్ అహ్మద్‌లు తలా రెండు వికెట్లు తీశారు. అనంతరం నెల్లూరు జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 14 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 29 పరుగులు చేసింది. నెల్లూరు జట్టు బ్యాటింగ్‌లో రోషన్ పవన్‌కుమార్ 17 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు.

27 నుంచి ఏఎన్ఎల్ స్థానంలో ఆర్టీసీ పార్శిల్ సేవలు



దృశ్యమాసలో పాల్గొన్న ఆర్టీసీ అధికారులు

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): ఈ నెల 27 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఏఎన్ఎల్ స్థానంలో ఆర్టీసీ పార్శిల్ సేవలు ప్రారంభమవుతాయని ఆర్టీసీ మార్కెటింగ్ ఈడీ శశిధర్ అన్నారు. అందులో భాగంగా కడప జిల్లాలో కూడా ఆర్టీసీ పార్శిల్ సేవలు మొదలవుతాయని చెప్పారు. విజయవాడ నుంచి బుధవారం నిర్వహించిన దృశ్య మాధ్యమం ద్వారా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ ప్రాంతీయ అధికారి చెంగల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు.. అత్యాధునిమైన పరిజ్ఞానంతో పార్శిల్ సేవలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కార్మికులకు ఒక్కో కవరుకు రూ.10 చెల్లిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడికైనా సామగ్రిని పంపుకోవచ్చునన్నారు. ఏడాదికి రూ. 150 కోట్ల వ్యాపారం చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ నష్టాల్లో ఉండడంతో పార్శిల్ ద్వారా సంస్థను ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఏఎన్ఎల్ స్థానంలో ఆర్టీసీ పార్శిల్ సేవలను నిర్వహిస్తున్నామన్నారు. 1985 నుంచి ఏఎన్ఎల్ ఉందన్నారు. ఈ నెల 26 నాటికి ఒప్పందం పూర్తవుతుందని, ఈ మేరకు ఏఎన్ఎల్ చేసే పార్శిల్ సేవలను ఆర్టీసీ చేస్తోందన్నారు. వస్తువులను ఇచ్చిన తరువాత మీ చరవాణికి సంక్షిప్త సమాచారం వస్తుందన్నారు, వస్తువులు గమ్యస్థానం చేరిన తరువాత కూడా సంక్షిప్త సమాచారం వస్తుందన్నారు. ప్రస్తుతానికి పార్శిల్ సేవలు బద్వేలు, జమ్మలమడుగు, కడప, రైల్వేకోడూరు, మైదుకూరు, ప్రొద్దుటూరు, పోరుమామిళ్ల, పులివెందుల, రాయచోటి, రాజంపేట, వేంపల్లె, ఎర్రగుంట్ల ప్రాంతాల్లో ఉన్నాయి. భవిష్యత్తులో ప్రతి ఒక్క మండల కేంద్రంలో పార్శిల్ కేంద్రాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. ఆర్టీసీకి వారికి రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి పార్శిల్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. ప్రస్తుతం ఏఎన్ఎల్ పార్శిల్ కేంద్రాల్లో పని చేస్తున్న హమాలీలకు ఏమాత్రం ఢోకా ఉండదన్నారు. వారినే కొనసాగిస్తామని చెప్పారు. వినాయక చవితి పండగకు వారి వారి సొంత ఊళ్లకు వచ్చే వారి కోసం జిల్లా ఈ నెల 24న బెంగళూరు నుంచి 40, హైదరాబాదు-14, చెన్నై-9 ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. అలానే తిరుగు ప్రయాణం కోసం మరిన్ని అదనపు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. రద్దీ పెరిగితే అదనంగా బస్సులను నడుపుతామని ఆర్ఎం చెప్పారు. త్వరలో కడప-రాజంపేటకు అల్ట్రా తెలుగు-వెలుగు బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. డిప్యూటీ సీటీఎం కిశోర్, డిప్యూటీ సీటీఎం కడప జోన్ మార్కెటింగ్ అధికారి జీవీ. రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి కృష్ణమూర్తి, కడప డిపో మేనేజరు గిరిధర్‌రెడ్డి ఉన్నారు.

Junior Inter
STUDY PLAN

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

CHEMISTRY

Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6
2) Hydrogen bond, types
3) Dipole moment def., applications
4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v = R$ 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.: SAQs:** 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.
4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.



Writer:
A.N.S. Sankara Rao
Subject Expert

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?



రచయిత
- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం.మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి ముందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్ల ధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్గీకరించజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నెరవేరినట్లే.

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యనాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14% 2) 15% 3) 16% 4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా 4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
3) 279 ఎ (1) 4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా 2) అసోం
3) గుజరాత్ 4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు

జవాబులు


1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!

చుకుచుకు కాదు... రయ్ రయ్!

కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్...
బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్...
తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్...
వివరాలు చదివేయమంటున్నాయ్...



1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మొనీ సీఆర్‌హెచ్ 380ఎ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్ఆర్ కింగ్డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్‌స్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు

– గౌతమ బుద్ధుడు

చిలిపి ప్రశ్న

రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?

- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?



నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- బి. రామారావు, నిజామాబాద్

కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం	V ☐☐	5. పెళ్లి	V ☐☐
2. గెలుపు	V ☐☐	6. అమ్మకం	V ☐☐
3. ఖరీదు	V ☐☐	7. నమ్మకం	V ☐☐
4. ఆశ్చర్యం	V ☐☐	8. పద్ధతి	V ☐☐

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు



గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లంలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

జవాబులు:

సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం

కవలలేరి: ఖ,గ

చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!

సుడోకు:

9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6

ఎందుకు? ఏమిటి? ఎలా?


గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ

జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్



నకిలీనోట్ల తయారీదారుల అరెస్టు


మైదుకూరు, న్యూస్‌టుడే : అంతర్జాల పరిజ్ఞానంతో నకిలీ నోట్ల తయారు చేసి మైదుకూరు పట్టణంలో మార్చడానికి ప్రయత్నిస్తున్న ప్రకాశం జిల్లా వాసులు ఇద్దరిని బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. రూ.500 నోట్లు ఐదు, రూ.2వేలు నోటు ఒకటి, ద్విచక్ర వాహనం, కొంత నగదు స్వాధీనం చేసుకున్నారు. మైదుకూరు పట్టణ సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం జంగంరెడ్డిపల్లెకు చెందిన పున్నపు చంద్రశేఖర్ నకిలీ నోట్ల తయారీ గురించి అంతర్జాలం ద్వారా తెలుసుకుని కంప్యూటర్, ప్రింటర్లను కొనుగోలు చేసి నకిలీ నోట్ల తయారీకి సిద్ధపడినట్లు చెప్పారు. అసలు నోట్లకు ఏమాత్రం తీసిపోని విధంగా నకిలీనోట్లను తయారు చేశారన్నారు. ప్రకాశం జిల్లాలో తయారు చేసిన నోట్లను వెంగళాపురం గ్రామానికి చెందిన తన స్నేహితుడు వెంకటేశ్వర్లుతో కలసి మార్పిడి చేసుకుంటూ మైదుకూరు చేరినట్లు పేర్కొన్నారు. పట్టణంలో అచ్చుకట్ల షేక్ హస్సేన్‌బాషాకు చెందిన స్టీల్, సిల్వర్ పాత్రలు విక్రయించే దుకాణంలో వస్తువు కొనుగోలు చేసి నకిలీనోటును మార్చినట్లు వివరించారు. దుకాణ యజమాని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చంద్రశేఖర్, వెంకటేశ్వర్లును అరెస్టు చేసినట్లు చెప్పారు. సమావేశంలో ఎస్ఐ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ గురప్ప, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.




అరెస్టు చేసిన నిందితులతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రామకృష్ణ

ఎన్టీఆర్ జలసిరితో రైతు ఇంట ఆనందం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో రైతుల ఇంట సిరులు పండించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జలసరిలో సోలార్ మోటార్లను అమర్చుతోందని మైదుకూరు సహాయ పథక సంచాలకులు రాఘవేంద్రరావు అన్నారు. వల్లూరు మండలంలో సి.కొత్తపల్లె గ్రామంలో గంగులయ్య పొలంలో సోలార్ పంపుసెట్లను అమర్చారు. ఈ నేపథ్యంలో బ్రహ్మంగారిమఠం, ఖాజీపేట, మైదుకూరు, దువ్వూరు, చాపాడు, ప్రొద్దుటూరు తదితర మండలాల రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ మేనేజర్ సత్యనారాయణ, కమలాపురం ఏపీడీ విజయకుమారి, బద్వేలు ఏపీడీ హరినాథ్, ఏపీవో రాధిక తదితరులు పాల్గొన్నారు.



చిరు పంట.. చిన్న బోయింది



- మారిన ప్రణాళిక.. వెయ్యి క్వింటాళ్లు తగ్గుదల
- 19 మండలాల్లో పరిస్థితులు తారుమారు
- అందుబాటులో విత్తనాలున్నాయన్న అధికారులు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రత్యామ్నాయ ప్రణాళిక మారింది. ఖరీఫ్ పంటల సాగు తీవ్ర వర్షాభావంతో భారీగా తగ్గింది. దీంతో వ్యవసాయశాఖ చిరు ధాన్యాల పంటలను సాగు చేయించేందుకు కసరత్తు చేపట్టింది. అందులో భాగంగా ముందుగా పంపిన ప్రత్యామ్నాయ ప్రణాళికకు తాజాగా పంపిణ ప్రణాళిక ప్రకారం చూస్తే సుమారు వెయ్యి క్వింటాళ్ల విత్తనాలు తగ్గాయి.

కాటేసిన ఖరీఫ్..

సేద్యాలకు అవసరమైన మాసం జూన్‌లో సాధారణ వర్షపాతం 69.2 మిల్లీమీటర్లయితే 87.1 మి.మీ, విత్తనానికి అవసరమైన మాసం జులైలో సాధారణ వర్షపాతం 96.7 మి.మీ అయితే వరుణుడు కరుణ సరిగ్గా లేక నమోదైన వర్షపాతం కేవలం 46.3 మి.మీ మాత్రమే. ఇక ఈ నెలలో అయితే 113.9 మి.మీ సాధారణ వర్షపాతానికి ఇప్పటి వరకు నమోదైంది కేవలం 68.4 మి.మీ మాత్రమే. దీంతో జిల్లా వ్యాప్తంగా తాజా ఖరీఫ్‌కు అన్ని పంటలు వెరసి 1,32,930 హెక్టార్లలో సాగు కావాల్సి ఉంది. సకాలంలో వర్షం పడకపోవడంతో కేవలం 58,097 హెక్టార్లలోనే పంటలు సాగు చేయాల్సి వచ్చింది. అందులో జిల్లా ప్రధాన పంటైన వేరుసెనగ సుమారు 21 వేల హెకార్టలో మాత్రమే సాగు చేశారు. వేరుసెనగ తరువాత ప్రధాన పంట అయిన వరి ఇప్పటికి కేవలం 7 వేల హెక్టార్ల వరకు సాగు అయింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ పంటలపై ఆధార పడి పంటలు సాగు చేసే రైతులు ధారణంగా దెబ్బ తిన్నారు. ప్రధానంగా రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, కమలాపురం ప్రాంతాలు, పులివెందుల, జమ్మలమడుగు పరిధిల్లోని కొన్ని ప్రాంతాల భూములు విత్తనం పడక బీడుగా బోసి పోవాల్సి వచ్చింది. వరుస కరవుతో జిల్లా ప్రజలు అవస్థలు పడుతుంటే ఈ ఖరీఫ్ కూడా కాటేయడంతో దిక్కు తోచని స్థితిలో రైతన్న ఉన్నారు.

ప్రత్యామ్నాయమే శరణ్యం..

ప్రధాన పంటలకు వరుణుడు దెబ్బ తీయడంతో రైతులకు ప్రత్నాయ పంటల కింద చిరు ధాన్య పంటలే దిక్కయ్యాయి. పూర్వం పూర్తిగా చిరు ధాన్య పంటలనే మన పూర్వికులు పూర్తి పంటలుగా సాగు చేసేవారు. కాలక్రమేనా రాను రాను వాణిజ్య పంటలు అందుబాటులోకి వచ్చాయి. దాంతో వ్యవసాయంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో చిరు ధాన్య పంటలను 90 శాతం వదిలేశారు. ఇదిగో ఇలా వర్షం ఎగవేసినప్పుడు యంత్రాంగం ప్రభుత్వాన్ని కోరి కొన్ని రకాల చిరు ధాన్య పంటలను రైతులకు అందచేస్తుంటుంది. అలా మన జిల్లాకు జొన్న, సజ్జ, అలసంద, ఉవలలు, మినుములు, పెసలును విత్తు కోవాలని సూచిస్తు అవసరమైన విత్తనాలను అందచేస్తుంది.

తగ్గిన విత్తనం..

జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల మేరకు ప్రధాన పంటలు దెబ్బతిన్నాయని చిరు ధాన్యాలు అవసరం కానున్నాయని ఈ నెల ప్రథమార్థంలో జిల్లా వ్యవసాయశాఖ ప్రణాళిక పంపింది. ఆ ప్రణాళిక ప్రకారం జొన్న, సజ్జ, కంది, మినుము, పెసర, ఉలవలు, తదితరాలు కలిపి సుమారు 5400 క్వింటాళ్లు కావాలని కోరారు. రెండ్రోజులు కిందట మార్చి పంపిన ప్రణాళికలో 4511 క్వింటాళ్లు కావాలని కోరుతూ నివేదించారు. ముందుగా జొన్న 150 క్వింటాళ్లు పెడితే ఇప్పుడు 121కి తగ్గించారు. అదే విధంగా సజ్జలు అప్పుడు 120 క్వింటాళ్లు అయితే ఇప్పుడు 100 చేశారు. అలసంద నాడు నేడు 2250కే పరిమితం చేశారు. ఉలవలను ముందు ప్రణాళికలో 2300 క్వింటాళ్లు కావాలని అడగ్గా ఇప్పుడు 1800లకు తగ్గించారు. బ్లాక్ గ్రాం నాడు కావాలని కోరలేదు. కానీ ఇప్పుడు 180 క్వింటాళ్లు ఇచ్చారు. అదే విధంగా పెసలు కూడా అప్పుడు ఇవ్వలేదు ఇప్పుడు 60 క్వింటాళ్లిచ్చారు. ఇక కందులు మొదటి ప్రణాళికలో 350 క్వింటాళ్లు, గడ్డి జొన్నలు 200 క్వింటాళ్లు కావాలని అడిగారు. వాటిని రెండో ప్రణాళికలో వాటిని తీసేశారు. దీంతో మొదటి ప్రణాళికకు రెండో ప్రణాళికకు చూస్తే ప్రత్యామ్నాయ పంటల కింద కావాల్సిన విత్తనాలు 889 తగ్గినట్లైయింది.

19 మండలాల్లో ప్రభావం

ప్రత్యామ్నాయ పంటలను 19 మండలాల్లో సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. రాయచోటి, సంబేపల్లె, సుండుపల్లె, చిన్నమండెం, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, వీరబల్లె, చక్రాయపేట, గాలివీడు, దువ్వూరు, ముద్దనూరు, కొండాపురం, సింహాద్రిపురం, తొండూరు, పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, బి.మటం మండలాల్లో విత్తనాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు అధికారులు. మొత్తం 4511 క్వింటాళ్లు విత్తనం కేటాయిస్తే అందులో 151 క్వింటాళ్లు గోదాముల్లో నిలువ (బఫర్) ఉంచాలని అధికారులు యోచిస్తున్నారు. మిగిలిన 4360 క్వింటాళ్లను ఆయా మండలాలకు చేరవేస్తున్నారు. ఈ నెలలో పంటలు సాగు చేసుకోవచ్చని వ్యవసాయాధికారులంటున్నారు.

అందుబాటులో విత్తనం..

ప్రత్యామ్నాయ పంటల కింద జిల్లాకు కావాల్సిన విత్తనం అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు ఠాగూర్‌నాయక్ అన్నారు. వర్షం పడితే ఈ నెల్లో విత్తనం వేసుకోవచ్చన్నారు. చిరు ధాన్య పంటల విత్తనాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. కావాల్సిన రైతులు తీసుకెళ్లొచ్చన్నారు.

ఎగువగొట్టివీడు ప్రాంతంలో మాగ్నటైట్ నిక్షేపాలు





క్షేత్ర స్థాయిలో విద్యార్థులు సేకరించిన మాగ్నటైట్ రాళ్లు.. భూముల్లో లభ్యమైన మాగ్నటైట్ ఇనుప ఖనిజం రాళ్లు

- ★ మాగ్నటైట్ రాళ్లను గుర్తించిన విద్యార్థులు
- ★ క్షేత్రస్థాయిలో సేకరించిన పరిశీలన
- ★ సర్వేతో వాస్తవాలు వెలుగులోకి

ఎగువగొట్టివీడు(గాలివీడు) న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎగువగొట్టివీడు పంచాయతీలో బుధవారం మాగ్నటైట్, హెమటైట్ వంటి ఇనుప ఖనిజ రాళ్లను గుర్తించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎ.రెడ్డెప్ప, సి.శశికుమార్ సొంతూరు కుమ్మరపల్లికి వెళ్తుండగా మార్గమధ్యలోని ఎస్సీ కాలనీ సమీప పొలాల్లో మాగ్నటైట్ రాళ్లను గుర్తించారు. వారి వద్ద ఉన్న అయస్కాంతాలో ఆకర్షిస్తున్న రాళ్లను సేకరించారు. ఈ విషయాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునగా శివభాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. పొలంలో లభించిన రాళ్లు అయస్కాంతాన్ని ఆకర్షిస్తున్నట్లు శివభాస్కర్ పరీక్షించారు. ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. పొలాల్లో ఉన్న రాళ్లను విద్యార్థులు సేకరించారు. అయస్కాంతాన్ని ఆకర్షిస్తునట్లు ధ్రువీకరించుకున్నారు.

మాగ్నటైట్ ఉన్న ప్రాంతాలు

ఎగువగొట్టివీడు పంచాయతీ కుమ్మరపల్లి ఎస్సీకాలనీ, రెడ్డివారిపల్లి, గొల్లపల్లి, మామిళ్లవారిపల్లి పరిసర ప్రాంతాల్లో మాగ్నటైట్ గనులు ఉన్నట్లు హెచ్ఎం పేర్కొన్నారు. ప్రభుత్వం సర్వే జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. ఖనిజ నిక్షేపాలు ఉన్నట్లయితే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పలువురు భావిస్తున్నారు.

విద్యార్థుల ద్వారా తెలిసింది : మా పాఠశాల విద్యార్థులు సేకరించిన పొలాల్లో లభించిన రాళ్లు అయస్కాంతాన్ని ఆకర్షిస్తున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులతో వెళ్లి క్షేత్రస్థాయిలో రాళ్లను సేకరించాం. అన్ని రాళ్లు అయస్కాంతాన్ని ఆకర్షిస్తున్నాయి. వాటి గుణాన్ని బట్టి హెమటైట్, మాగ్నటైట్ ఖనిజ లక్షణాలు కనిపించాయి. పూర్తి స్థాయిలో సర్వే జరిపితే ఎంత మేరకు ఖనిజాలు ఉన్నాయో తెలుస్తుంది. వాటి ద్వారా గ్రామాభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నా.

- మునగా శివభాస్కర్, హెచ్ఎం. జడ్పీ ఉన్నత పాఠశాల ఎగువగొటివీడు, గాలివీడు మండలం

దాహం తీసిన ప్రాణం

- నీటి కోసం వెళ్లి మృత్యుఒడిలోకి
- చిన్నారిని మింగేసిన రహదారి ప్రమాదం
- పోలుబుచ్చయ్యగారిపల్లిలో విషాదం

సాయంత్రం బడి గంట మోగింది. పాఠశాల నుంచి ఇంటికి వెళ్లాలని ఉత్సాహంగా బయటికొచ్చాడు ఆ బాలుడు. రోజులాగే అక్కతో కలిసి ఇంటిబాట పట్టాడు. జాతీయ రహదారిని దాటేశారు. కాసేపటికి దాహమేసింది. దాహార్తి తీర్చుకోవడానికి ఎదురుగా ఉన్న దుకాణం వైపు వెళ్లాడు. అక్కడ నీటిపొట్లం కొనుగోలు చేసి రోడ్డు దాటుతుండగా మృత్యువు లారీ రూపంలో దూసుకొచ్చింది. బలంగా ఢీకొట్టింది. ఎగిరి కిందపడిన చిన్నారి క్షణాల్లో ఊపిరి వదిలాడు. కళ్లముందే తమ్ముడు మృతిచెందడంతో సోదరి.. సహ విద్యార్థి ఇకలేడని మిగతా విద్యార్థులు తల్లడిల్లిపోయారు. ఇక తల్లిదండ్రులైతే సొమ్మసిల్లి పడిపోయారు.

మృతి చెందిన చక్రినాథ్‌రెడ్డి →




మంటపంపల్లె (ఒంటిమిట్ట), న్యూస్‌టుడే : ఒంటిమిట్ట మండలం మంటపంపల్లెలో కడప-రేణిగుంట జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఆదెన చక్రినాథ్‌రెడ్డి (11) మృతి చెందాడు. పోలుబుచ్చయ్యగారిపల్లికి చెందిన ఆదెన వెంకటరెడ్డి, లక్ష్మీదేవి దంపతులకు ఇద్దరి సంతానం. వీరిద్దరూ మంటపంపల్లెలోని పెన్నా పాఠశాలల్లో చదువుతున్నారు. కుమార్తె అశ్విని ఎనిమిదో తరగతి. కుమారుడు చక్రి ఆరో తరగతి. ఊర్లో నుంచి జాతీయ రహదారి వరకు వస్తారు. అక్కడి నుంచి బస్సులో బడికి చేరుకుంటారు. రోజులాగే బడి సమయం ముగియగానే ఇంటికి రావాలని వచ్చారు. బస్సు కోసం కాసేపు ఎదురుచూశారు. దప్పిక కావడంతో చక్రి ఎదురుగా రహదారికి అవతలి వైపున ఉన్న దుకాణం వద్ద కెళ్లి నీటి పొట్లం తీసుకున్నాడు. తిరిగి రోడ్డు దాటుతుండగా కడప నుంచి తిరుపతి వైపు వేగంగా వెళుతున్న లారీ చక్రిని ఢీకొట్టింది. తలకు తీవ్రమైన గాయాలు తగిలాయి. చోదకుడు లారీని ఆపకుండా వెళ్లిపోయాడు. స్థానికులు నందలూరు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడ ఆపేసి స్వాధీనం చేసుకున్నారు. ఘటనా స్థలానికి సమీపంలోనే చక్రి అక్క అశ్విని, ఆ గ్రామానికి చెందిన విద్యార్థులు ఉన్నారు. తమ్ముడు రక్తం మడుగులో పడుండటం చూసిన అశ్విని కన్నీరుమున్నీరుగా విలపించింది. తల్లిదండ్రులు లక్ష్మీదేవి, వెంకటరెడ్డి ఘటనా స్థలికి చేరుకున్నారు. కన్నకొడుకు ఇకలేడని తెలుసుకుని గుండెలవిసేలా విలపించి సొమ్మసిల్లి పడిపోయారు. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్న ఎవరూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంటపంపల్లె, రామచంద్రాపురం, మల్లంపేట, మారయ్యగారిపల్లి, అచ్చంపేట, అమ్మవారిపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. వాహనాలను కదలనీయకుండా అడ్డుకున్నారు. సుమారు రెండున్నర గంటల పాటు ఆందోళన చేపట్టారు. సీఐ కె.రవికుమార్, ఎస్సై జె.ధనుంజయుడు, ఏఎస్సై ఎన్.శ్రీధర్‌బాబు ఇక్కడికి చేరుకున్నారు. ఆందోళనకారులతో చర్చించారు. వేగ నిరోధకాలు ఏర్పాటు చేయిస్తామని, వాహనాల వేగంగా వెళ్లకుండా, ఇకమీదట ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని సీఐ, ఎస్సై హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. చక్రి మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు.





ఘటనా స్థలిలో గూమికూడిన జనం.. కుమారుడు మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి లక్ష్మీదేవి

చిత్రాలు : శ్రీనివాస పట్నాయక్





టవర్లపై విధులు.. గాల్లో ప్రాణాలు

రెండస్తుల భవనం నుంచి కిందకు చూస్తే కళ్లు తిరుగుతాయి.. అంతకంటే పైఅంతస్తులకు వెళితే కిందకు చూడాలంటేనే భయం.. అన్ని రకాలుగా రక్షణగా ఉన్న భవనంపైనే ఇలాగుంటే చుట్టూ ఎలాంటి రక్షణ లేదు.. కేవలం తాళ్లే రక్షణ.. పైపులు.. ఇనుప కమ్మీలపై కూర్చుని పనులు చేయాలి. ఇదంతా నేలమీదైతే పర్వాలేదు. 50 నుంచి 100 అడుగులు ఎత్తున్న టవర్లపై ఈ పనులన్నీ చేయాలి. వినడానికి భయంగా ఉంది కదూ! ఈ చిత్రాలు చూడండి మీకే తెలుస్తుంది.

రాయచోటి రోడ్డులో జమాల్‌పల్లె.. ఎల్ఎన్.పురం మధ్యలో జరుగుతున్న హెవీ లైన్ నిర్మాణం పనుల సందర్భంగా తీసిన చిత్రాలివి.

ఆదర్శం ప్రకాశం పంతులు జీవితం

అరవిందనగర్, (కడప): స్వాతంత్ర్య సంగ్రామంలో అహర్నిశలు పోరాడి రాష్ట్రానికే తొలి ముఖ్యమంత్రిగా నిలిచిన మహనీయుడు ప్రకాశం పంతులని ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు అన్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలిలో బుధవారం రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కర్నూలు రాజధానిగా ఏర్పాటు చేసిన తొలి తెలుగు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నిలిచి ఎంతోమందికి పేదలకు మేలు చేసేలా చూసాడని ఆయన త్యాగలు, సేవలు చిరకాలం గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. డీఆర్వో నరసింహారావు, కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఆర్డీవో చిన్నరాముడు, డీఈవో శైలజ, వివిధ శాఖల అధికారులు రామచంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి, సంజీవరావు, రామోహ్మన్, ఆర్ఎంఎస్ఏ డిప్యూటీ డీఈవో నాగమునిరెడ్డి, తహసీల్దారు ప్రేమంత్‌కుమార్, నగరంలోని పలు నగరపాలక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రకాశం పంతుల విగ్రహానికి అంజలి ఘటిస్తున్న కలెక్టర్ బాబూరావు, చిత్రంలో జిల్లా అధికారులు

ఇసుక అక్రమ రవాణా ఆపేందుకు సీసీ కెమెరాలు

జిల్లా సచివాలయం: జిల్లాలో అక్రమంగా తరలిపోతున్న ఇసుక రవానాను అడ్డుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ బాబూరావు నాయుడు స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలోని దృశ్యమాధ్యమ కేంద్రంలో బుధవారం జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్ దృశ్య మాధ్యమ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇసుక అక్రమ రవాణాను దాదాపు అరికట్టామని అయితే బెంగళూరు మార్గంలో కొంత రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోందని దీన్ని నివారించేందుకు ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు జాతీయ రహదారుల అధికారులతో చర్చిస్తున్నామన్నారు. డీఆర్వో నరసింహారావు, సీపీవో తిప్పేస్వామి, డీపీవో సుబ్రమణ్యం, జడ్పీ డిప్యూటీ సీఈవో ఖాదర్‌బాషా, ఎస్ఈ సంజీవరావు, నాగేశ్వర్రావు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ మురళి, డీఎంహెచ్‌వో డాక్టర్ రామిరెడ్డి, కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, పీడలీ ప్రసాద్, విజయకుమార్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా సచివాలయం: మౌలిక వసతులు లేని సమయంలోనే నాణ్యమైన విద్య లభించేదని కానీ ఇప్పుడు అన్ని వసతులున్నా నాణ్యమైన విద్య కొరవడుతోంది లోపం ఎక్కడుందో ఉపాధ్యాయులు గుర్తించి అందుకు అనుగుణంగా విద్యా ప్రమాణాలు పెంచేలా చూడాలని జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశం జిల్లా విద్యాశాఖాధికారి శైలజ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సరైన వ్యాయామం లేనందున విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అవి ఆత్మహత్యల వరకు దారి తీస్తున్నాయన్నారు. ఐపీఈ భానుమూర్తిరాజు, క్రీడల సమన్వయకర్త రవీంద్ర, పాఠశాలల క్రీడల కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, ఆర్ఐపీఈ రామకృష్ణ, డిప్యూటీ డీఈవో జిలానీ బాషా పాల్గొన్నారు.

వేరుసెనగను దున్నేశారు

వర్షం లేక.. పంట ఎదగక..

పశుగ్రాసమైన పంటలు

న్యూస్‌టుడే – భద్రంపల్లె(తొండూరు)

ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుసెనగ పంట పశువులకు గ్రాసమైంది. సాగుచేసిన రైతులకు మొదటికే మోసం వచ్చింది. సీజన్ ప్రారంభ దశలోనే పంటల సాగుకు కాస్త వర్షం కురిసింది రైతులు జూన్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వేరుసెనగ, పత్తి, పంటలు సాగు చేశారు. అప్పటి నుంచి వరుణ దేవుడు మొహం చాటేయడంతో వేరుసెనగ పంట మొలక దశలోనే ఎదుగుదల లేకుండా ఆగిపోయింది. పైరు ఎదుగుదల లేక భూమికే అత్కుపోయింది. ఇక పంట దిగువడి ఉండదని భావించి దున్నేస్తున్నారు. ఏటా ఎకరాకు రూ.7 వేల నుంచి రూ.14 వేల వరకు నష్టపోతున్నామని భద్రంపల్లె రైతు కర్నాటి సోమిరెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా వేరుసెనగ పంటను 50 శాతం మేర సాగు చేశారు. అక్కడక్కడ బోర్ల సాయంతో పంటను కాపాడుకుంటున్నారు. మెట్టలో మాత్రం వర్షలు లేక పంట ఎదుగుదల ఆగిపోయింది. ఆ పంటను పూర్తి స్థాయిలో తొలగించార ఆయన తెలిపారు. రైతు ఏటా వేరుసెనగ పంట ద్వారా నష్టపోతున్నా ఆశ చావక ప్రతిసంవత్సరం ఈ వేరుసెనగ పంటను సాగుచేయడానికి సిద్ధమవుతూ నష్టం చవిచూస్తున్నారు. రోజూ మేఘాలు దోబూచులాడుతున్నాయే తప్ప చినుకు మాత్రం నేల రాలడం లేదు. దాదాపు 65 రోజులైనా వాన కురవక పంటను దున్నేస్తున్నాం. మమ్మల్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

వేరుసెనగ పంటను పశువులకు వదిలేశారు ఇలా.. .. ట్రాక్టరుతో పంటను దున్నేస్తున్న రైతులు



అవసరమైతే పరికరాలు ఇస్తాం

వేరుసెనగ పంటను దున్నేయడం వాస్తవమే.ఈ విషయం ఉన్నతాధికారులకు తెలుపుతాం. పంట ఎండిపోతుంటే సమీపంలో బోర్లు ఉంటే పైపులు, స్పింకర్లు అందించేందుకు ప్రయత్నం చేస్తాం.

-వ్యవసాయాధికారి కిషోర్ నాయక్